RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,266 | పేజీలు -12 | మంగళవారం -28 - జూలై - 2026 | వెల రూ.2/-

## ఆసుపత్రి నుంచి సోనమ్ వాంగ్‌చుక్ డిశ్చార్జ్.. నేరుగా అక్కడకు..

గురుగ్రామ్: పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ సోమవారం గురుగ్రామ్‌లోని మెదాంతా



ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆయన 6 రోజుల పాటు అక్కడ చికిత్స పొందారు. మెదాంతా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వెంటనే సోనమ్ వాంగ్‌చుక్ తన భార్య గీతాంజలి ఆంగ్మోతో కలిసి రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీకి కృతజ్ఞత చెప్పేందుకే వచ్చానని వాంగ్‌చుక్ అన్నారు.

## చంద్రుడి గుంతల వెనుక అసలు కథ ఇదే..
## కొత్త అధ్యయనంలో ఆసక్తికర విషయాలు



- చంద్రుడి గుంతలపై కొత్త అధ్యయనం
- చాంగ్‌ఈ-6 నమూనాల విశ్లేషణ
- గ్రహశకలాలు ఢీకొనడం క్రమంగా తగ్గినట్లు గుర్తింపు
- 'లేట్ హెవీ బాంబార్డ్‌మెంట్' సిద్ధాంతానికి సవాల్
- చంద్రుణ్ని 'టైమ్ క్యాప్సూల్'గా పేర్కొన్న శాస్త్రవేత్తలు
- భూమిపై జీవం ఆవిర్భావంపై కొత్త ఆధారాలకు ఆశ

## లాఠీచార్జ్ ఎలా చేస్తారు?.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: విద్యార్థుల ఆందోళనలు, పోలీసుల చర్యలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా



సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనలను సాకుగా చూపుతూ పోలీసులు మితిమీరిన బలప్రయోగాన్ని సమర్థించలేరని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.



## రేవంత్ రెడ్డి 21 ఏళ్ల వయసు ప్రతిపాదన.. తెలంగాణ బీజేపీ చీఫ్ తీవ్ర ఆగ్రహం

- చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 21కి తగ్గించాలన్న సీఎం
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ ఎత్తుగడ అని రామచందర్ రావు ఆరోపణ
- దమ్ముంటే ఖర్గేను తప్పించి యువనేతకు పగ్గాలు ఇవ్వాలని సవాల్

## హైకోర్టు సంచలన నిర్ణయం..
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

- ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
- చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు
- లోతుకుంట భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
- 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
- బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్



హైదరాబాద్, : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయన స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..
# యశోదా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్!




- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి
- అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు
- మెదడు పనితీరు సాధారణ స్థితికి రావాల్సి ఉందన్న వైద్యులు

హైదరాబాద్ : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే ఉండి వైద్యులను అడిగి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని కేసీఆర్ కు వైద్యులు వివరించారు. ఆయన అవయవాలన్నీ సరిగ్గా పనిచేస్తున్నాయని, మెదడు పనితీరు సాధారణ స్థితికి రావలసి ఉందని, దీనిపై స్పష్టత రావడానికి మరో 48 గంటల సమయం పడుతుందని తెలిపారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత ఖర్చయినా సరే మెరుగైన వైద్యం అందించి పూర్తి కోలుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల కృషి, దైవానుగ్రహం, ప్రజల ప్రార్థనలతో ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఏం చేస్తారో ఏమో తెలీదు.. మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మాత్రం కాపాడండి" అని వైద్యులకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

## కేసులు ఎత్తివేయకుంటే..
## - కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

- ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని సీజేపీ ఆరోపణ
- ఢిల్లీ వెలుపల నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్
- అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలన్న కాక్రోచ్ జనతా పార్టీ
- హామీలు అమలు చేయకుంటే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరిక

ఢిల్లీ,: నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన






## 'హైకోర్టు తీర్పు సీఎం రేవంత్‌కు చెంప దెబ్బ'

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు: కిషన్ రెడ్డి



- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు

హైదరాబాద్, : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థను తీవ్రంగా మోసం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు.

## సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ.. కరూర్ బాధితుల నియామకాలు రద్దు



- తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చే జీవోను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు
- ఈ నియామకాలు రాజ్యాంగంలోని సమానత్వ, సమాన అవకాశాల హక్కులకు విరుద్ధమని వ్యాఖ్య
- ప్రభుత్వ ఉద్యోగాలను విషాదాలకు పరిహారంగా ఇవ్వలేమన్న కోర్టు

## రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...
## ఇక ఫలితాలపై దృష్టి సారించాలి: మంత్రి నారా లోకేశ్

- పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ
- మీకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారని విద్యార్థులతో వ్యాఖ్య
- మౌలిక వసతులున్నా అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉండటంపై అసంతృప్తి
- విద్యా సంస్కరణలు పూర్తయ్యాయని, ఇక ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాకానుకలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న వైనం




అమరావతి,: రాష్ట్రంలో విద్యా రంగంలో సంస్కరణల పర్వం ముగిసిందని, ఇకపై కేవలం ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు మంచి మార్కులు రాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన పనితీరుకు మార్కులు తగ్గిస్తారని, కాబట్టి విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఉత్సాహపరిచారు. సోమవారం కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి లోకేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా ఆరా తీశారు.



పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి

తనిఖీలో భాగంగా మంత్రి లోకేశ్ నేరుగా పదో తరగతి 'ఏ' సెక్షన్ గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం కేవలం 67 శాతంగా ఉంది. ఇది రాష్ట్ర సగటు కంటే 11 శాతం తక్కువ. మీ సీనియర్ల కంటే మీరు బాగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశలు. నా జీవితంలో కూడా ఆ సమయంలోనే మార్పు వచ్చింది. ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

## చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి కుప్పానికి, ఇప్పటి కుప్పానికి ఎంతో తేడా ఉంది: నారా భువనేశ్వరి



- కుప్పం పీఎంకే తాండాలో పర్యటించిన నారా భువనేశ్వరి
- మహిళలు ఏదైనా సాధించగలరని, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచన
- కుప్పంకు 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ
- కృష్ణా జలాలతో కుప్పం నీటి కష్టాలు తీర్చింది చంద్రబాబేనని వెల్లడి
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేస్తోందని స్పష్టం

అమరావతి,: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కుప్పం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళుతోందని ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. సోమవారం రామకుప్పం మండలం, పీఎంకే తాండాలో పర్యటించిన ఆమె, స్థానిక మహిళలతో ముఖాముఖి నిర్వహించారు.

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం: మంత్రి నారా లోకేశ్



- వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దామని లోకేశ్ సవాల్
- జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' జబ్బు ఉందని ఎద్దేవా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యమన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు

## ఆసుపత్రి నుంచి సోనమ్ వాంగ్‌చుక్ డిశ్చార్జ్.. నేరుగా అక్కడకు..

మొదటి పేజీ తరువాయి

మహాత్మా గాంధీకి కృతజ్ఞత చెప్పేందుకే వచ్చానని వాంగ్‌చుక్ చెప్పారు. అహింసాయుత ఉద్యమం గాంధీ చూపిన మార్గమని చెప్పారు. ఇంతకు ముందు వాంగ్‌చుక్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో వీడియో విడుదల చేస్తూ.. "ఈ రోజు నన్ను డిశ్చార్జ్ చేస్తున్నారు. ఇప్పుడు నేను చాలా బాగున్నాను. నా శరీరం నెమ్మదిగా బలాన్ని తిరిగి పొందుతోంది" అని చెప్పారు. లద్దాక్‌కు తిరిగి వెళ్లే ముందు మహాత్మా గాంధీకి నివాళి అర్పించేందుకు రాజ్‌ఘాట్‌కు వెళ్తానని చెప్పారు. జంతర్ మంతర్ వద్ద జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నపత్రం లీక్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో సాగిన విద్యార్థుల ఆందోళనకు పెద్ద సంఖ్యలో వచ్చి మద్దతు ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మెదాంతా ఆసుపత్రి కూడా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ప్రకటన విడుదల చేసింది. "డిశ్చార్జ్ చేసే సమయానికి ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది. ఆయన పూర్తిగా అప్రమత్తంగా ఉన్నారు. ఔట్ పేషెంట్‌గా వచ్చి క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని సూచించాం" అని మెదాంతా ది మెడిసిటీ వైద్య సూపరింటెండెంట్ డాక్టర్ సంజయ్ దురాణి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వాంగ్‌చుక్ జూలై 21న ఢిల్లీలో జరిగిన 'సంసద్ చలో' ర్యాలీ తర్వాత ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. జూలై 18న జంతర్ మంతర్ నుంచి ఆయనను తీసుకెళ్లి ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ 3 రోజుల పాటు చికిత్స పొందారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు వ్యతిరేకంగా, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో విస్తృత సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ వాంగ్‌చుక్ జంతర్ మంతర్ వద్ద 26 రోజుల నిరాహార దీక్షకు నాయకత్వం వహించారు. ప్రధాన్ రాజీనామాకు ఒక రోజు ముందు, జూలై 24న ఆయన నిరాహార దీక్షను ముగించారు.

## చంద్రుడి గుంతల వెనుక అసలు కథ ఇదే..
## కొత్త అధ్యయనంలో ఆసక్తికర విషయాలు

ఢిల్లీ,: రాత్రివేళ ఆకాశంలో కనిపించే చంద్రుణ్ని గమనిస్తే పెద్ద పెద్ద మచ్చలు స్పష్టంగా కనిపిస్తాయి. అయితే అవన్నీ గుంతలు అనే విషయం శాస్త్రవేత్తలు ఎప్పుడో తేల్చారు. అయితే అవి ఎలా ఏర్పడ్డాయి? ఎందుకు అన్ని గుంతలు ఉన్నాయి? అనే ప్రశ్నకు శాస్త్రవేత్తలు తాజాగా కొత్త సమాధానం కనుగొన్నారు. చంద్రుడి అవతలి వైపు నుంచి చైనా తీసుకొచ్చిన రాతి నమూనాలపై నిర్వహించిన అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిశోధన సౌర కుటుంబం తొలి దశ చరిత్రపై కొత్త అవగాహన కల్పిస్తోంది. చంద్రుడిపై కనిపించే గుంతల చరిత్రపై కొత్త ఆధారాలు లభించాయి. భూమిపై గాలి, వర్షం, అగ్నిపర్వతాలు, భూకంపాల వంటి ప్రకృతి మార్పుల వల్ల పురాతన ఆనవాళ్లు చెరిగిపోతుంటాయి. కానీ చంద్రుడిపై అలాంటి మార్పులు చాలా తక్కువగా ఉండటంతో గ్రహశకలాలు, తోకచుక్కలు ఢీకొన్న ప్రతిసారి ఏర్పడిన గుంతలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. అందుకే చంద్రుణ్ని గత చరిత్రను భద్రపరిచిన 'టైమ్ క్యాప్సూల్'గా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. చైనా చేపట్టిన చాంగ్'ఈ-6 మిషన్ చంద్రుడి అవతలి వైపు నుంచి రాతి నమూనాలను భూమికి తీసుకొచ్చింది. వాటిని పరిశీలించిన శాస్త్రవేత్తలు.. గతంలో భావించినట్లు ఒకేసారి భారీ సంఖ్యలో గ్రహశకలాలు ఢీకొనలేదని తేల్చారు. బిలియన్ల ఏళ్ల పాటు క్రమంగా ఢీకొట్టే ఘటనలు తగ్గుతూ వచ్చాయని గుర్తించారు. పరిశోధకులు 4.33 బిలియన్ నుంచి 1.13 బిలియన్ సంవత్సరాల నాటి రాతి నమూనాలను విశ్లేషించారు. ఈ అధ్యయనం ప్రకారం ఒకప్పుడు భావించిన 'లేట్ హెవీ బంబార్డ్‌మెంట్' సిద్ధాంతానికి భిన్నమైన ఆధారాలు లభించాయి. సుమారు 4 బిలియన్ సంవత్సరాల క్రితం ఒక్కసారిగా భారీ స్థాయిలో ఢీకొన్న ఘటనలకన్నా, కాలక్రమేణా వాటి సంఖ్య తగ్గుతూ వచ్చిందని వెల్లడైంది. ఈ పరిశోధన భూమి చరిత్రను అర్థం చేసుకోవడంలో కూడా ఉపయోగపడనుంది. భూమి, చంద్రుడు రెండూ దాదాపు 4.5 బిలియన్ సంవత్సరాల క్రితం ఒకే సమయంలో ఏర్పడ్డాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందువల్ల చంద్రుడిని గ్రహశకలాలు ఢీకొట్టిన ఘటనలు.. అప్పట్లో భూమిపైనా కూడా ఎలాంటి పరిస్థితులు ఉండేవో అంచనా వేయడానికి దోహదపడతాయని భావిస్తున్నారు. భూమిపై జీవం ఆవిర్భావానికి ఈ ఘటనలు ఏమైనా కారణమయ్యాయా అనే అంశంపై కూడా మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

## లాఠీచార్జ్ ఎలా చేస్తారు?.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

విద్యార్థుల ఆందోళనలను సాకుగా చూపుతూ పోలీసులు మితిమీరిన బలప్రయోగాన్ని సమర్థించలేరని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. కాగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, సీజేపీ నిరసనల సందర్భంగా వారిపై పోలీసుల చర్యల విషయమై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై సోమవారం విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు, ప్రత్యేకించి నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ చేయలేరు. ఎక్కడైనా పోలీసులు మితిమీరిన బలప్రయోగానికి పాల్పడితే దానిని అరికట్టాల్సిందే. ప్రతి పౌరుడి హక్కులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ విచారణలో జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి మాట్లాడుతూ..'విద్యార్థుల భద్రత ఎంత ముఖ్యమో, పోలీసుల భద్రత కూడా అంతే ముఖ్యం. నిరసనకారులు పోలీసులపై కూడా దాడులకు పాల్పడకూడదు. పోలీసుల చర్యలకు సంబంధించి తగిన ఎస్ఓపీలు ఎందుకు లేవో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరవచ్చు" అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో నిరసనల్లోకి అరాచకులు, సామాజిక వ్యతిరేక శక్తులు చొరబడి పోలీసులపై దాడులకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని కోర్టు వ్యాఖ్యానించింది. అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఉండాలని స్పష్టం చేసింది. శాంతియుత నిరసనలు, పోలీసుల చర్యల నిర్వహణకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన మార్గదర్శకాలు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నిరసనకారులు కూడా హింసకు తావులేకుండా ఆత్మనియంత్రణ, క్రమశిక్షణ పాటించడం అత్యంత కీలకమని పేర్కొంది. విద్యార్థుల నిరసనలు, పోలీసుల వ్యవహార శైలిపై దాఖలైన పిటిషన్లపై తదుపరి విచారణను సుప్రీంకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది.

## రేవంత్ రెడ్డి 21 ఏళ్ల వయసు ప్రతిపాదన..
## తెలంగాణ బీజేపీ చీఫ్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, : చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కొట్టిపారేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం ఈ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వాన్ని జెన్-జీ యువత ప్రశ్నిస్తోందనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. చట్టసభల సభ్యులకు తగిన అనుభవం అవసరమని భావించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి రాజ్యాంగ నిర్మాతలు ఈ వయసును 25 ఏళ్లుగా నిర్ధారించారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తొలగించి ఒక యువ నేతకు బాధ్యతలు అప్పగించాలని రాంచందర్ రావు సవాల్ విసిరారు. తమ పార్టీ మాత్రం నితిన్ నబీన్‌ను జాతీయ అధ్యక్షుడిగా నియమించి యువతకు నిజమైన ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన పోల్చి చెప్పారు. దేశంలోని యువత బీజేపీపైనే విశ్వాసం ఉంచిందని, అందుకే తమ పార్టీ అతిపెద్ద రాజకీయ శక్తిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన జెన్-జీ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, స్థానిక సంస్థల ప్రతినిధులుగా పోటీ చేయగలిగినప్పుడు, ఎమ్మెల్యే, ఎంపీలుగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. ఈ అంశంపై ఆగస్టు మొదటి వారంలో శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తీర్మానం చేస్తామని, దాన్ని ప్రధాని నరేంద్ర మోదీకి పంపుతామని ప్రకటించారు.

## హైకోర్టు సంచలన నిర్ణయం..
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి



కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారం విచారణకు వచ్చిన సందర్భంగా రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని అందులో పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించి పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టులు, న్యాయవ్యవస్థపై తమకు అత్యున్నత గౌరవం ఉందని పేర్కొంటూ జరిగిన పరిణామాలకు బేషరతుగా క్షమాపణలు కోరారు. అయితే రంగనాథ్ వివరణతో సంతృప్తి చెందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రంగనాథ్‌పై ఇప్పటికే దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని గుర్తు చేసింది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ కేసులు ఎందుకు నమోదవుతున్నాయని ప్రశ్నించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని ప్రభుత్వ న్యాయవాదిని నిలదీసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే తీరును ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలు హైడ్రా వ్యవహారంలో కీలక పరిణామంగా మారాయి. కమిషనర్ మార్పుతో పాటు ఐజీ స్థాయి అధికారిని నియమించాలని ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## కేసులు ఎత్తివేయకుంటే..
## - కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

ఢిల్లీ,: నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, అసోం, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాల్లో విద్యార్థులు, నిరసనకారులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. "బీజేపీ లేదా ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిరసనకారులపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోబోమని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలోనే మేము మా దేశవ్యాప్త ఆందోళనను విరమించుకున్నాం. అయితే, ప్రస్తుతం వస్తున్న నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకుని, అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేసేలా చూడాలని కోరారు. మంగళవారం లోగా లిఖితపూర్వక హామీ ఇస్తామన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఒకవేళ హామీలను గౌరవించకపోతే తదుపరి కార్యాచరణ చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర మంత్రులతో జరిపిన చర్చల అనంతరం సీజేపీ తన 36 రోజుల సుదీర్ఘ ఆందోళనను శనివారం విరమించుకున్న విషయం తెలిసిందే. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసనకారులపై నమోదైన కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వ హామీల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఢిల్లీలో నమోదైన సుమారు 15 ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణపై ఉన్నతాధికారుల నుంచి అధికారిక ఆదేశాలు వచ్చాకే తదుపరి చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. మరోవైపు, బీహార్‌లోని సివాన్‌లో నిరసనకారులపై ఏకే-47 ఎక్కుపెట్టిన ఒక కానిస్టేబుల్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

## 'హైకోర్టు తీర్పు సీఎం రేవంత్‌కు చెంప దెబ్బ'

హైదరాబాద్ : హైదరాబాద్ హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ తీర్పు సీఎం రేవంత్‌కు చెంప దెబ్బగా అభివర్ణించిన ప్రవీణ్‌కుమార్.. హైడ్రా పేరుతో ప్రభుత్వం ఎన్నో దారుణాలు చేసిందన్నారు. హిట్లర్ ఆదర్శమంటూ హైడ్రాను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్.. క్రూరమైన 99 జీవో తీసుకొచ్చారన్నారు. హిట్లర్ రక్తపాతం చేసినట్లు హైడ్రాతో హైదరాబాద్‌లో విధ్వంసం సృష్టించారన్నారు. 'దివ్యాంగుల కాలనీని కూడా హైడ్రా నేలమట్టం చేసింది. అమీన్‌పూర్‌లో ఎన్నో బిల్డింగ్‌లను కూల్చేశారు. ఘోరమైన, క్రూరమైన చరిత్ర హైడ్రాకు ఉంది. జీవో నంబర్ 99లో చెప్పినట్లు హైడ్రా నడుచుకోలేదు. కూల్చివేతలు వద్దని హైకోర్టు చెప్పినా బిల్డింగ్‌లను నేలమట్టం చేశారు. కోర్టులకు సెలవులు ఉన్నప్పుడు చూస్కొని హైడ్రా విరుచుకుపడేది. హైడ్రా పేరుతో ఎన్నో దారుణాలు చేశారు. పిల్లల పుస్తకాలు చిందర వందర చేశారు, ముసలమ్మను ఈడ్చిపడేశారు. దిగువ మధ్యతరగతి, పేదల ఇళ్లపై హైడ్రా విరుచుకుపడింది. ధనవంతుల బిల్డింగ్‌ల జోలికి హైడ్రా వెళ్లలేదు. సీఎం రేవంత్ సోదరుడు ఇల్లును హైడ్రా కూల్చలేదు. రంగనాథ్ కాకపోతే మరొకరు వస్తారు.. అసలు చేపిస్తున్నది ఎవరు..?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రవీణ్ కుమార్.

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు: కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి



సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాల కోసం సింగరేణిని వాడుకుని, దానికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని చేకూర్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థలో 49 శాతం వాటా, తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్న ఆయన... కేసీఆర్ పాలనలో సింగరేణిని ఒక రాజకీయ వేదికగా మార్చేసి, దాని ఆదాయానికి కోలుకోలేని గండి కొట్టారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిని పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ సింగరేణి పరిస్థితిలో పెద్దగా మార్పు ఏమీ రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, సింగరేణి పునరుద్ధరణకు, కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ..
## కరూర్ బాధితుల నియామకాలు రద్దు



ఢిల్లీ,: కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకాలు రాజ్యాంగంలోని 14, 16 అధికరణాలకు (సమానత్వపు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు) విరుద్ధమని పేర్కొంటూ సోమవారం కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్. శక్తివేల్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. "విషాదకర ఘటనలు సంభవించినప్పుడు పరిహారంగా ప్రభుత్వ ఉద్యోగాలను పంపిణీ చేయలేరు. ఇది ఇప్పటికే కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి, విధి నిర్వహణలో ఉండి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అన్యాయం చేయడమే అవుతుంది" అని కోర్టు అభిప్రాయపడింది. ఇటువంటి నియామకాలను అనుమతిస్తే భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వంటి ఇతర ఘటనలు జరిగినప్పుడు కూడా బాధితులు ఇదే తరహా డిమాండ్లు చేసే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్?లో ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ నిర్వహించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, తన కరూర్ పర్యటనలో బాధితుల కుటుంబాలకు చెందిన 31 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్ వంటి ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. వారిలో ఇప్పటికే 29 మంది విధుల్లో చేరారు. ఈ నియామకాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని తేల్చింది. నేరుగా ఉద్యోగాలు కల్పించడానికి బదులుగా బాధితుల కుటుంబ సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శిక్షణ వంటివి అందించి, వారు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది.

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో
## బహిరంగ చర్చకు నేను సిద్ధం: మంత్రి నారా లోకేశ్



అమరావతి,: డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ అధినేత జగన్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. డీఎస్సీ అంశంపై జగన్‌తో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే చర్చకు రావాలని ఆయన అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేశ్, జగన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు నేను సిద్ధం. ఈ చర్చ కేవలం డీఎస్సీకే పరిమితం కాదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన లిక్కర్, భూ కుంభకోణాలపై కూడా చర్చిద్దాం" అని సవాల్ విసిరారు. 2 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీది అయితే, ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయని నీచ చరిత్ర జగన్‌ది అని లోకేశ్ ధ్వజమెత్తారు. "వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు. మేము 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే, దాన్ని అడ్డుకోవాలని 150 కేసులు వేశారు. ఆ కేసులన్నీ కోర్టులు కొట్టివేయడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే.. గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయ్‌ను గొడ్డలితో లేపేయడం, తల్లి, చెల్లిని ఇంటి నుంచి తరిమేయడం అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు 'క్రెడిట్ చోర్ డిజార్డర్' (సీసీడీ) అనే జబ్బు ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకొచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి పరిశ్రమలను తానే తెచ్చానని జగన్ చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ విజయాలను, వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాలు గెలిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి కుప్పానికి, ఇప్పటి కుప్పానికి ఎంతో తేడా ఉంది: నారా భువనేశ్వరి

అమరావతి,: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కుప్పం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళుతోందని ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. సోమవారం రామకుప్పం మండలం, పీఎంకే తాండాలో పర్యటించిన ఆమె, స్థానిక మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచినందుకు తాండా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి కుప్పానికి, ఇప్పటి కుప్పానికి ఎంతో వ్యత్యాసం ఉందని భువనేశ్వరి గుర్తుచేశారు. నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే కాకుండా, ఒకేసారి 30 పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నారని, వీటి ద్వారా వేలమందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. గతంలో తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడిన కుప్పానికి కృష్ణా జలాలను తీసుకొచ్చి దశాబ్దాల కలను చంద్రబాబు నెరవేర్చారని, నదుల అనుసంధానంతో సాగు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాకూడదని, వారిలో ఏదైనా సాధించగల శక్తి ఉందని భువనేశ్వరి ప్రోత్సహించారు. నైపుణ్య శిక్షణా కేంద్రాల ద్వారా శిక్షణ పొంది, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. "ఒకప్పుడు వ్యాపారం అంటే నాకూ తెలియదు. ధైర్యంగా ముందడుగు వేస్తేనే ఏదైనా సాధించగలం" అని తన అనుభవాన్ని పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితులు కూడా లేవని ఆమె విమర్శించారు. చంద్రబాబు సుపరిపాలన అందిస్తారనే బలమైన నమ్మకంతోనే ప్రజలు కూటమిని ఆశీర్వదించారని అన్నారు. ఎన్నికల హామీలైన ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పీఎంకే తాండాలో రూ.75 లక్షలతో సీసీ రోడ్లు, రూ.30 లక్షలతో రహదారుల నిర్మాణం చేపట్టామని, కమ్యూనిటీ భవనంతో పాటు గోకులం షెడ్లకు, ఓం శక్తి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు భువనేశ్వరి వివరించారు.

## రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...
## ఇక ఫలితాలపై దృష్టి సారించాలి: మంత్రి నారా లోకేశ్



మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

చిక్కీకే ఎక్కువ మంది ఓటు

అనంతరం పాఠశాలలో అమలవుతున్న 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్' అందజేత, మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం (ఫైన్ రైస్) అందిస్తున్నామని తెలిపారు. "మీలో రాగిజావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం?" అని మంత్రి సరదాగా ప్రశ్నించగా, ఎక్కువ మంది చిక్కీకే ఓటేశారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాలకు 2.76 రేటింగ్ ఉన్నప్పటికీ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్) కేవలం 0.9 శాతం రేటింగ్‌తో చాలా తక్కువగా ఉండటంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "అద్భుతమైన వసతులు, మంచి ఉపాధ్యాయులు ఉన్నా ఫలితాలు ఎందుకు రావడం లేదు? పట్టణానికి దగ్గరగా ఉన్న పాఠశాలలో ఈ పరిస్థితి ఆమోదయోగ్యం కాదు" అని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రెండూ ముఖ్యమే

విద్యావ్యవస్థ విజయవంతం కావాలంటే సాఫ్ట్‌వేర్ (బోధన), హార్డ్‌వేర్ (వసతులు) రెండూ ముఖ్యమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇంటర్మీడియట్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే వొకేషనల్ కోర్సుల ల్యాబ్‌లపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. 340 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఫలితాల్లో గణనీయమైన మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చి ఉత్సాహపరిచారు.

## తిరుపతిలో కలకలం.. తొలి కరోనా కేసు నమోదు



అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. తాజాగా తిరుపతిలో తొలి కరోనా కేసు నమోదయింది. తిరుపతి అర్బన్ ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కోవిడ్ పాజిటివ్‌గా తేలడంతో తిరుపతిలో మొదటి కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా, జూలై 23న నిర్వహించిన పరీక్షల్లో కరోనా నిర్ధారణ అయింది. అయితే ఆమె కుటుంబ సభ్యులకు జరిపిన పరీక్షల్లో ఎలాంటి వైరస్ లక్షణాలు లేవని వైద్యారోగ్య శాఖ స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కూడా కేసుల సంఖ్య పెరుగుతోంది. శనివారం ఒక్కరోజే ఏపీలో మరో 10 మందికి పైగా కరోనా బారిన పడ్డారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 49కి చేరగా, ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 24 మంది చికిత్స పొందుతున్నారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొత్త కేసులు వెలుగుచూడగా... కృష్ణా, తిరుపతి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కో కేసు నమోదైంది. ఇప్పటివరకు రాష్ట్రంలో కరోనాతో నలుగురు మృతి చెందినట్లు వైద్యశాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. కేసుల సంఖ్య పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు.

## గ్లాస్గోలో రజతంతో మెరిసిన రాజా ముత్తుపాండి..
## తమిళనాడు అథ్లెట్‌కు సీఎం విజయ్ భారీ నజరానా



ఢిల్లీ,: స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడలు 2026లో రజత పతకం సాధించిన తమిళనాడు వెయిట్‌లిఫ్టర్ రాజా ముత్తుపాండికి రాష్ట్ర ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. పురుషుల 65 కేజీల విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన రాజాకు రూ. 30 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. ఈ విజయం రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజా ముత్తుపాండికి సీఎం విజయ్ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై రాజా కనబరిచిన పట్టుదల, రికార్డు స్థాయి ప్రదర్శన తమిళనాడుకు, యావత్ దేశానికి గర్వకారణమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యున్నత క్రీడా ప్రోత్సాహకాల్లో ఒకటిగా ఈ నగదు పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రాజా విజయం స్ఫూర్తితో రాష్ట్రంలోని వర్ధమాన క్రీడాకారులు క్రీడల్లో రాణించి, తమిళనాడుకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో రాజా ముత్తుపాండి మొత్తం 286 కిలోల బరువును ఎత్తి రెండో స్థానంలో నిలిచాడు. స్నాచ్ విభాగంలో తొలి ప్రయత్నంలో 125 కేజీలు, రెండో ప్రయత్నంలో 126 కేజీలు విజయవంతంగా ఎత్తాడు. ఇక క్లీన్ అండ్ జర్క్ విభాగంలో 158 కేజీలు, 160 కేజీల బరువును సునాయాసంగా ఎత్తి రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. ఈ విజయంపై సీఎం విజయ్ స్పందిస్తూ.. "గ్లాస్గో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 65 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో రజత పతకం గెలిచిన రాజా ముత్తుపాండికి నా హృదయపూర్వక అభినందనలు. అతడి విజయం తమిళనాడుకు ఎంతో గర్వకారణం. ఈ విజయం మన యువతకు స్ఫూర్తినివ్వాలని, తమిళనాడుకు, దేశానికి మరిన్ని విజయాలు సాధించిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. రాజా ముత్తుపాండికి అంతర్జాతీయ పోటీల్లో పతకాలు గెలవడం కొత్తేమీ కాదు. 2025లో జరిగిన కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లోనూ రజతం సాధించాడు. అదే ఏడాది నార్వేలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 65 కేజీల విభాగంలో 9వ స్థానంలో నిలిచి, తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనగా 299 కేజీల (స్నాచ్ 130 కేజీలు ం క్లీన్ అండ్ జర్క్ 169 కేజీలు) బరువును ఎత్తాడు.

## నేను స్ట్రీట్ ఫైటర్‌ను: జైరామ్ రమేశ్‌కు ధర్మేంద్ర ప్రధాన్ కౌంటర్



ఢిల్లీ,: నీట్ పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌కు సోమవారం పార్లమెంటులో ఘన స్వాగతం లభించింది. చిరునవ్వుతూ కారు దిగిన ధర్మేంద్ర ప్రధాన్, అందరికీ అభివాదం చేస్తూ లోపలికి వెళ్లారు. పలువురు అధికార పక్ష ఎంపీలు ఆయనకు సంఘీభావం తెలుపుతూ శాలువా కప్పి, సంప్రదాయ టోపీతో సత్కరించారు. ఎలాంటి ఆరోపణలు లేకపోయినా ఒక మంత్రి స్వచ్ఛందంగా రాజీనామా చేయడం ఇదే మొదటిసారని ఒక ఎంపీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పార్లమెంట్ కారిడార్‌లో కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్, ధర్మేంద్ర ప్రధాన్‌ను ఉద్దేశించి "అప్పుడప్పుడు ఇలా జరుగుతుంటుంది" అని వ్యాఖ్యానించారు. దీనికి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, "ఏమీ జరగలేదు. నేను వీధి పోరాటాల నుంచి వచ్చిన యోధుడిని (స్ట్రీట్ ఫైటర్), ఏసీ గదుల్లో కూర్చునే కార్యకర్తను కాదు" అని కౌంటర్ ఇచ్చారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో జరిగిన నిరసనల నేపథ్యంలో, ఆయన రాజీనామా చేయాలనే డిమాండ్ బలంగా వినిపించడంతో శనివారం ప్రధాన్ తన పదవి నుంచి తప్పుకున్నారు. దేశ వ్యతిరేక శక్తులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకోకూడదని, విద్యార్థుల భవిష్యత్తు చట్టపరమైన చిక్కుల్లో పడకూడదనే ఉద్దేశంతోనే తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు.

# రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు ,కడియం శ్రీహరి..



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,జూలై27(లోకల్ గైడ్ న్యూస్):రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం ధర్మసాగర్ రిజర్వాయర్ సౌత్ కెనాల్ నుండి నీటిని స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి విడుదల చేశారు.



ఎల్ నీనో ప్రభావం వల్ల వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా నిలిచేందుకు రిజర్వాయర్ ద్వారా వరదల్లు తొట్లు నింపడం తో పాటు, కుంటలు, పుష్పాలు సమృద్ధిగా ప్రవహించే తరుణంలో ఘన స్వాగతం పలికారు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని హసన్పర్తి,ఐనవోలు,వర్ధన్నపేట మండలాల పరిధిలోని రైతుల పంట పొలాలకు నీళ్లు అందించడం కోసం సౌత్ కెనాల్ గేట్లను ఎత్తి కాల్వల ద్వారా జలాలను విడుదల చేశామన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నీళ్లు వస్తాయని వర్షాలు సమృద్ధిగా పడితే నిరంతరం నీళ్లు వస్తూనే ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ నీటి నిలువలతో కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి సమస్య కొంత మేరకు సమస్య పరిష్కారం కానుందని పేర్కొన్నారు.ఇప్పుడు కాలువ ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. ప్రజలకు,రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్,45 డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి,44వ డివిజన్ అధ్యక్షులు సదానందం,46వ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్,ఐనవోలు సర్పంచుల ఫోరం అధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి,ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,సీనియర్ నాయకులు విసం సురేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజేష్ రెడ్డి,దువ్వ నవీన్,సదానందం,నియోజకవర్గాల,డివిజన్,మండల,గ్రామ ముఖ్య నాయకులు, సర్పంచులు,కార్యకర్తలు,రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె ఒప్పందాలను వెంటనే అమలు చేయాలి . ఆర్టీసీ డిపో ముందు కార్మికుల ధర్నా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .ఆర్టీసీలో ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షిస్తూ, పెండింగ్ అలవెన్సులు, పీఆర్సీ ఏరియర్స్‌తో పాటు సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కె.ఎస్. రెడ్డి, నల్లగొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.సోమవారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ ఆర్టీసీ డిపో ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం--యాజమాన్యంతో జరిగిన చర్చల్లో అంగీకరించిన ఒప్పందాలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కమిటీతో జరిగిన చర్చల (ప్రొసీడింగ్స్) కాపీని వెంటనే కార్మిక సంఘాలకు అందించాలని, అంగీకరించిన అన్ని అంశాల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.2026 మే 21న జరిగిన చర్చల ప్రకారం అలవెన్సులను 80 శాతం పెంచి జూలై నెల జీతాల నుంచే అమలు చేయాలని కోరారు. బ్రెడ్ విన్నర్ స్కీంలో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఆర్టీసీ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్లకు జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కమిటీని వెంటనే ఏర్పాటు చేసి, అన్ని కార్మిక సంఘాల అభిప్రాయాలతో ప్రతిపాదనలు రూపొందించి సంఘాలకు అందించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని, పీఎఫ్ హయ్యర్ పెన్షన్ అంశంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఈ అంశానికి కో-ఆర్డినేటర్లను నియమిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు.2019 సమ్మె సందర్భంగా నమోదు చేసిన పోలీసు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, డిపో మరియు రీజియన్ స్థాయిలో కార్మిక సంఘాలతో చర్చించి పని భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల ప్రత్యేక సమస్యలను పరిష్కరించి, అన్ని రీజియన్లలో ప్రమోషన్లపై పారదర్శకంగా, సక్రమంగా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నల్లగొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, ఆర్టీసీ స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ ఉపాధ్యక్షులు కె. చంద్రమౌళి, రీజియన్ సహాయ కార్యదర్శి శ్యాంసుందర్, డిపో ఉపాధ్యక్షులు సి.హెచ్. రేవతి, డిపో సహాయ కార్యదర్శి పి. వెంకటేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణతో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



లోకల్ గైడ్. ఖమ్మంనగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని.61.50 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మలఖమ్మం, నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షణతో నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు.ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్లో రూ. 61.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి వర్యులు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,ప్రజలకు ఉపయోగ పడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో చేపట్టి పరిపాలనా పరంగా పాటు మన్నికగా ఉండే విధంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ఖమ్మం నగర అభివృద్ధికి వందల కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని అన్నారు.ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని మంత్రి తెలిపారు. నగరంలో విశాలమైన రహదారులు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పురోగతి పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరా



ఖమ్మం, లోకల్ గైడ్. ఖమ్మంనగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పురోగతి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో వరద గండం లేకుండా అండర్



గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఖానాపురం చెరువు అలుగు వరద పోటెత్తగా అనేక డివిజన్లు ముంపుకు గురవుతున్నాయని మంత్రి అన్నారు. వర్షాల వరద నీటిని తరలించేందుకు వంద కోట్ల తో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఖమ్మం నగరానికి తాగు నీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి అన్నారు. కృష్ణా నది నీళ్లు సరఫరా కానీ పక్షంలో గోదావరి నీళ్లతో పరిష్కారం చేయనున్నామన్నారు. గోదావరి జలాలు మున్నేరు వరకు తరలించామని తెలిపారు.ఖమ్మం నగరంలో వరద ముంపు తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. 200 కోట్లతో అమృత్ పథకం పనులు సాగుతున్నాయన్నారు. ఆటోమేషన్ విధానంలో అమృత్ పథకం ద్వారా రక్షిత తాగునీరు సరఫరా చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగు నీటి పథకం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొ

# గద్వాల్‌లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ఇంటర్వ్యూలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) జూలై 27గద్వాల్‌లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ఈనెల 28న ఇంటర్వ్యూలు మరియు డెమోలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్ ‌ఽ అప్లికేషన్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ విభాగాలలో గద్వాలలో ఎం.ఏ.ఎల్.డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు తమ విద్యా అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, అనుభవ ధ్రువపత్రాలు, బీసీ/ఎస్సీ/ఎస్టీ/ఈడబ్ల్యూఎస్ ప్ర. సర్టిఫికెట్లు మరియు ఇతర ఆధార పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. ఇంటర్వ్యూ మరియు డెమో నందు అభ్యర్థుల బోధనా నైపుణ్యం, విద్యా అర్హతలు, ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు.

# బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చిట్యాల పట్టణానికి చెందిన దీపికకు 50 వేల ఆర్థిక సహాయం. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.చిట్యాల పట్టణానికి చెందిన మిర్యాల దీపిక బి . టెక్ . ద్వితీయ సంవత్సరం చదువుతు కాలేజ్ ఫీజు చెల్లింపులో ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక పట్టణ నాయకులు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం విద్యార్థిని తండ్రి మిర్యాల నరేష్ కుమార్ కి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీపిక ఎలాంటి ఆటంకాలు లేకుండా చదువు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

గ్రామపంచాయతీ భవనాలు ప్రజలకు మెరుగైన సేవలు అందించే కేంద్రాలుగా నిలవాలి.

మహిళా సమైక్య భవనం ద్వారా మహిళల ఆర్థిక సామాజిక సాధికారతకు మరింత బలం చేకూరుతుంది . ప్రభుత్వ విప్ ,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.కట్టంగూర్ మండలం మల్లారం గ్రామ నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.అనంతరం గ్రామ మహిళా అభ్యున్నతికి దోహదపడే నూతన మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు ప్రజలకు మెరుగైన సేవలు అందించే కేంద్రాలుగా నిలవాలని, మహిళా సమాఖ్య భవనం ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక



సాధికారతకు మరింత బలం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుతోనే రైతులకు మేలు

నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ చైర్మన్



లోకల్ గైడ్ కురవి మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో తీవ్ర వర్షాభావ పరిస్థితులలో రైతులకు ఆరు తడి పంటల సాగుతోనే మేలు జరుగుతుందని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు కురవి మండల కేంద్రం రైతు వేదికలో విత్తన మేళాను ప్రారంభించిన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో ఏర్పడిన అసాధారణ పరిస్థితుల వలన వర్షపాతం లేక, చెరువులు కుంటలలో నీరు లేకపోవడం, బోర్లు, బావులలో నీటి లభ్యత చాలా తక్కువగా ఉండటం వలన ఎక్కువ నీరు అవసరం ఉండే వరి లాంటి సాంప్రదాయ పంటలు వీడనాడి, తక్కువ నీరు తో పండే పప్పు, చిరు ధాన్యాలు మరియు కూరగాయల పంటలు సాగు చేయడానికి రైతాంగం సన్నదం కావాలని, సాగుకు అవసరమయ్యే విత్తనాలు సబ్సిడీతో రైతు వేదికలలో ఉన్నందున రైతు సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు విత్తన మేళాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి, పెసర, కంది విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు ఏఈఓలు రాజేశ్వరి, విజయేందర్, రజినీకాంత్, రవివర్మ,రమ్య, పూజిత రైతులు పాల్గొన్నారు

# ఎస్సీలకు పదిహేను శాతం రిజర్వేషన్లు అన్ని ఎన్నికలలో అమలుపరచాలి.

గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్కు వినతి.

బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించినటువంటి గ్రీవెన్స్ లో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ ఆధ్వర్యంలో కలెక్టర్ బి చంద్రశేఖర్ కి ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లను అన్ని ఎన్నికలలో అమలు పరచాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నర్సింహా మాట్లాడుతూ విద్యలగా అయితే ఉద్యోగ, విద్యార్థులకు ఇచ్చేటువంటి అన్ని ఎన్నికలలో 15 శాతం రిజర్వేషన్లను ఎస్సీ జనాభా ప్రాతిపదికన వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జీ వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి,సీనియర్ నాయకులు చింత ముత్యాల రావు, మాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జాని, బలరాం దాసరి ఈశ్వర్,ఉబ్బపల్లి నాగరాజు,చింతపల్లి వెంకన్న, చిత్రం ఉదయ్, గుముగుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు

# ఈరోజు జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో నిర్వహించినటువంటి



గ్రీవెన్స్ లో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీ బాకీ నరసింహా గారి ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లను అన్ని ఎన్నికలలో అమలు పరచాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అంకురి నర్సింహా గారు మాట్లాడుతూ విద్యలగా అయితే ఉద్యోగ, విద్యార్థులకు ఇచ్చేటువంటి అన్ని ఎన్నికలలో 15 శాతం రిజర్వేషన్లను ఎస్సీ జనాభా ప్రాతిపదికన వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ గారి ద్వారా డిమాండ్ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జీ వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి,సీనియర్ నాయకులు చింత ముత్యాల రావు, మాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జాని, బలరాం దాసరి ఈశ్వర్,ఉబ్బపల్లి నాగరాజు,చింతపల్లి వెంకన్న, చిత్రం ఉదయ్, గుముగుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మందుల సామేల్ సారి చెప్పాలి: ఉబ్బు వెంకటయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి: జూలై 27(లోకల్ గైడ్):తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోమటిరెడ్డి బ్రదర్స్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య డిమాండ్ చేశారు. లక్కారం లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మాట్లాడుతూ అన్ని కులాల ఓట్లతో 50 వేల మెజార్టీతో గెలిచిన మందుల సామేల్ దళితుల కార్డుతో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో కొత్త పంచాయతీ తీసుకువస్తున్నాడని అందుకు తుంగతుర్తిలోని దళితుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. గతంలో రాజగోపాల్ రెడ్డి దయవల్ల టికెట్ వచ్చిందని చెప్పిన సామేల్ ఇప్పుడు ఎవరి దయ వల్ల టికెట్ రాలేదని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఎమ్మెల్యే తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం కులం ప్రస్తావన తీసుకొస్తున్నాడని అన్నారు. నియోజకవర్గం లోనీ దళితులకు ఎన్ని పదవులు ఇచ్చావో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలకు అన్యాయం జరుగుతున్నదని అన్న రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలలో తప్పేముందో చెప్పాలని, మంత్రి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకుల కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తే నీకు కలిగిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ , వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్,కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు.

# స్థానిక 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో వేముల పెదలింగయ్య సునీత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇల్లు గృహప్రవేశం.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు 33వ డివిజన్ జానకి మోహన్ రెడ్డి ,34 వ డివిజన్ కార్పొరేటర్ ఏదుల శ్రీధర్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో వేముల పెద్దలింగయ్య- సునీత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఈరోజు జరిగింది.స్థానిక కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, 34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుల్ల శ్రీధర్ రెడ్డి పాల్గొని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, కత్తుల రాంబాబు, నాగార్జున రెడ్డి, దేవిరెడ్డి, నాగవెల్లి రమేష్ గౌడ్,శ్యామ్,హరి, బొజ్జ వెంకన్న,గోవర్ధనగిరి తదితరులు పాల్గొన్నారు.

# 13వ డివిజన్ విద్యుత్ నగర్ లో జరుగుతున్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్:నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ విద్యుత్ నగర్ లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి పరిశీలించారు .ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, విద్యుత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివో ఏ లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 18 వేల హామీని వెంటనే అమలు చేయాలి

లేకపోతే పెన్ డౌన్ సిద్ధమవుతాం

కలెక్టరేట్ ధర్నాలో జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ హెచ్చరిక.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన 18 వేల వేతన హామీని ఇతర వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్థాకలతో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్,ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు. ప్రమాద బీమా 10 లక్షలు, టాప్స్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు,పిఎఫ్, ఈఎస్ఐ పర్మినెంట్ ఇవ్వాలని పోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు.వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ ఈ రాష్ట్రంలో అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు పెంపు కోసం ఇచ్చిన జీవోలు సవరించాలని కోరారు.సేర్ప్ సీఈఓ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పి.సులోచన లు మాట్లాడుతూలి వివో ఎల సమస్యలన్నీ పరిష్కరించకపోతే పెన్ డౌన్ కు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న, యూనియన్ జిల్లా నాయకులు కె రేణుక, బి సురేష్, కే చంద్రకళ,వై పాపయ్య ,వల్లెపు రాజేశ్వరి,జటావత్ సరోజ,బుర్రి రేణుక, శేఖర్ పద్మ ,ఆర్ బి నాయక్ ధనలక్ష్మి ,కే సువర్ణ, సుజాత, సంతోష రజిత సైదులు,సైదమ్మ, లక్ష్మి, అంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




లోకల్ గైడ్. మధిర ఖమ్మమధిర లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అల్పాహార కార్యక్రమం భవిష్యత్ లో



దిగ్విజయంగా ముందుకు సాగాలని జరిపించిన నృసింహ మహా యాగంలో పాల్గొన్న అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటుగా అందించే మిల్క్ యూనిట్ ను ప్రారంభించారు. అల్పాహారం తయారు చేసే యంత్రాలను, కూరగాయలాంజ్ శుద్ధిచేసే మెషీనరీని, ఇతర అన్ని రకాల ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అల్పాహారం చేశారు. ఇడ్లి, పొంగల్, ఉప్మా, పూరీ, రాగి ఇడ్లి, ఇతర వంటకాలను ఆయన రుచి చూసారు. అల్పాహారం సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థులకు ఇడ్లీలు, ఇతర వంటకాలను వడ్డించారు. భట్టి విక్రమార్క వడ్డించే సమయంలో ఆయనతో మాట్లాడేందుకు, చేయిని కలిపేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని చూపారు. అనంతరం వివిధ పాఠశాలలకు అల్పాహారాన్ని అందించే వాహనాలను ఉప ముఖ్యమంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సభ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విద్యార్థులంతా ముక్తకంఠంతో పాడడంతో సభ వాతావరణం ఉద్వేగంగా.. ఉత్సాహంగా మారింది. వేదిక మీదున్న ఉప ముఖ్యమంత్రి చిన్నారుల ఉత్సహాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత పగడాల మంజుల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

కారేపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు



కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 27 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల జన్మదిన వేడుకలను సోమవారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ మణియర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పగడాల మంజుల నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో ఆమె మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో సంవత్సరాలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, సర్పంచ్ పొడుగు పెంటయ్య, ఉప సర్పంచ్ తాటి రామారావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ గుండ్ల జగన్నాథం, బీసీ సెల్ అధ్యక్షుడు బోళ్ల రమేష్, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆదేర్ల రాములు, మైనార్టీ సెల్ నాయకుడు తాజుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు హనీఫ్, మైనార్టీ జిల్లా నాయకుడు మజీద్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షుడు చాగంటి చిన్న వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు కురుసం సత్యనారాయణ, వైరా సోషల్ మీడియా కన్వీనర్ కనకం పవన్ కళ్యాణ్, సన్నీ, వేమూరి తామస్ తదితరులు పాల్గొని పగడాల మంజులకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత కున్సీ సూగప్ప హస్తమ యం



నారాయణపేట జూలై 27:కృష్ణ మండలం కున్సి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుగప్ప సోమవారం తుది శ్వాస విడిచారు.నిరుపేద కుటుంబంలో జన్మించి సెంట్రిశీఫ్ కులిగా జీవనోపాది కోసం హైదరాబాద్ కు వెళ్లి శ్రమతో కష్టపడి అంచలు అంచలుగా ఎడిగి పెద్దా బిల్డర్గా హైదరాబాద్ లో పడ్డారు. ముదిరాజ్ రాష్ట్ర ముక్య నాయకులుగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిదృష్టిలో పడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని దిల్లీ స్థాయిలో తన మార్కును ఏర్పరుచుకున్నారు. మక్త ల్,నారాయణపేట నియోజకవర్గ ల్లో పోటీ చేసి ఓటమి చెందారు.ఓటమి చెందినా రెండు నియోజాక వర్గాలలో ప్రజల హృదయాల్లో సుగప్ప ముదిరాజ్ ప్రజల హృదయాల్లో ముద్ర వేసుకున్నారు.ఆయన మృతికి కాంగ్రెస్ నాయకు లు ,ముదిరాజ్ సంఘం నాయకులు శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాల ని ఆ భగవంతున్ని ప్రార్థించారు

# ప్రతి ఒక్కరు ఓటును సురక్షితం చేసుకోవాలి బిజెపి బి ఎల్ ఓ లు సహకరించాలి బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ



నారాయణపేట జూలై 27:ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బిజెపి నిర్వహిస్తున్న సంపర్క్ అభియాన్ లో భాగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ 24 గంటల పాటు మరికల్ మండలంలో పర్యటించా రు.ఈ సందర్భంగా మాద్వార్ గ్రామం లోని ఓ నిరుపేద బిజెపి కార్యకర్త ఇంట్లో ఆత్మీయంగా భోజ నం చేసి, అదే ఇంట్లో బస చేశారు. అనంతరం కార్యక ర్తలతో సమావేశమై సర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రాము ఖ్యత, ప్రతి అర్హుడైన ఓట రు పేరును జాబితాలో నమోదు చేయించడం, తప్పులను సరిదిద్దడం, ప్రతి బూత్‌లో పార్టీ కార్య కర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన విధానం గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యద ర్శి తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు వేణుగోపాల్, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మండల నాయకులు రాజేష్ యాదవ్, వడ్డే శ్రీరామ్, మాధవరం ఉప సర్పంచ్ భీమన్న, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, సీమ శివకుమార్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు..

# సుగప్ప ముదిరాజ్‌కు టి ఆర్ ఎస్ ఘన నివాళులు



నారాయణపేట జూలై 27:ప్రజా సేవకు అంకితభా వంతో జీవించి, సామాజిక సేవలో తనదైన ముద్ర వేసిన సుగప్ప ముదిరాజ్ గారి అంత్యక్రియల్లో బాపన్‌పల్లి సర్పంచ్, తెలంగాణ రక్షణ సేన నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జి గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గవి నోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సుగప్ప ముదిరాజ్ మరణం సమాజానికి తీరని లోటని, నిరుపేదల అభ్యు న్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిం చారు.ఈ అంత్యక్రియల్లో మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముది రాజ్, అందె బాబయ్య, గౌని శ్రీనివాస్, కొండయ్య, గోనెల శ్రీనివాస్, ఉలిగుం డం మహేష్, పల్లెబండ నర్సిములు తదితరులు పాల్గొని సుగప్ప ముదిరాజ్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# అబ్దుల్ కలాం కు ఘన నివాళి



నారాయణపేట జూలై 27: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సోమ వారం మాజీ రాష్ట్రపతి ఏ పి జే అబ్దుల్ కలాం కు ఘనంగా నివాళి అర్పించా రు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వం చేపట్టి ఎబివిపి నూతన కమిటీని ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎబివిపి నాయకుడు ఇంతియాజ్ మాట్లాడుతూ ఏ.పీ.జే అబ్దుల్ కలామ్ ఈ దేశానికి ఎంతో గౌరవాన్ని తెచ్చిన వ్యక్తిలో ఈయన ఒకరు అని ఈయనను మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ఎంతగానో మనమందరం గౌరవిస్తాం అన్నారు.ఈరోజు అన్ని ఎన్నో మిస్సైల్స్ తయారు చేసే వారందరికీ స్ఫూర్తిదాయకంగా ఏ.పీ.జే అబ్దుల్ కలాం నిలుస్తున్నారన్నారు. విద్యార్థులందరూ కూడా ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలకు ఎలా చేరుకోవాలి నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ కళాశాల అధ్యక్షులు తరుణ్, రోహిత్, అభి, లక్ష్మీ కాంత్ రెడ్డి, చరణ్, సంతోష్,కార్యకర్తలు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమ బాట

పి అర్ టి యు జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి



నారాయణపేట జూలై 27:ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమ బాట తప్పదని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షు డు వై.జనార్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం పి ఆర్ టి యు టీఎస్ కోస్గి మండల శాఖ అధ్యక్షులు రాజేంద్ర బాబు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో 2026 -2027 విద్యా సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కోస్గి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బహార్ పేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోస్గి తదితర పాఠశాలలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అధికారంలోకి రాగానే పిఆర్సి పెండింగ్ డీఏలు ఇస్తామని చెప్పి నేటికీ ప్రభుత్వము ఇవ్వక పోవడం శోచనీయమని వారన్నారు.రాష్ట్ర ప్రభు త్వం నెలరోజులలోగా పి ఆర్సి ప్రకటించకపోతే పెద్ద మొత్తంలో కలిసి వచ్చే సంఘాలతో కలిసి ఉద్యమ బాట పడుతున్నామని అందుకు ఉపాధ్యాయులు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధం గా ఉపాధ్యాయులు హెల్త్ కార్డుల విషయంలో లేవనె త్తిన సందేహాలను నివృత్తి చేస్తూ ఎలాంటి ఇబ్బంది లు లేకుండా వాటినములు చేయాలని అన్నారు. అదేవి ధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక విద్యార్థి ఉపాధ్యా యుల నిష్పత్తి ఉన్న జిల్లా నారాయణపేట జిల్లా అని ప్రభుత్వము వెంటనే ఈ జిల్లాకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బి మధుసూద న్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేందర్ రెడ్డి శ్రీ మధుసూ దన్ రెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ రావు సాగర్ రామకృష్ణారెడ్డి ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సూగప్పకు నివాళులు అర్పించిన పేట ముదిరాజ్ నాయకులు



నారాయణపేట జూలై 27:నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారా యణ చౌరస్తాలో సీనియర్ నాయకుడు సూగప్ప ముది రాజ్ చిత్రపటానికి నారాయ ణపేట పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం సూరప్ప అకాల మరణం చెందడం తో నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘానికి తీరనిలోటని మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు క్రాంతి కుమార్ ముదిరాజ్ సంఘం నాయ కులు సరాఫ్ నాగరా జ్ ,కాకర్ల భీమయ్య లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో సూరప్ప నారాయణ పేట జిల్లా ముదిరాజ్ నాయకులకు చేశారు. అంతేకాకుండా ఆయన చేసిన సేవలను మర్చిపో లేని వారు అన్నారు. అనంతరం ఆయన సొంత గ్రామంలోని అంతక్రియలకు నారాయణపేట నుండి నాలుగు వాహనాలలో ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అంతక్రియలకు తరలి వెళ్లిన వారిలో కోనంగేరి హనుమంతు మిర్చి వెంకటయ్య మనోహర్ ప్రసాద్ గౌడ్ వకీల్ ప్రశాంత్ వకీల్ సంతోష్ కుమార్ లతోపాటు తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## జంతర్ మంతర్ లో విప క్షాల దిగజారుడు రాజకీ యం

### బిజెపి రాష్ట్ర నేత కొండయ్య



నారాయణపేట జూలై 27:నీట్ పరీక్షల పేరుతో జరిగిన నిరసనల్లో విపక్షాలు దిగజా రుడు రాజకీయాలు చేశా యని బిజెపి రాష్ట్ర నాయ కులు బి.కొండయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు దేశ వ్యతిరేక శక్తులు, హిందూ వ్యతిరేక శక్తులు తమ రాజకీయ ఎజెండాను అమలు చేయా లని ప్రయత్నించినప్పటికీ, అలాంటి ప్రయత్నాలు విజయవంతం కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించిందని బి. కొండయ్య పేర్కొన్నారు.బంగ్లాదేశ్, శ్రీలంక,నేపాల్ వంటి దేశాల్లో జరిగిన పరి ణామాలను దేశ ప్రజలు చూశారని, అలాంటి పరిస్థి తులు భారతదేశంలో తలెత్తకుండా ప్రజాస్వా మ్యాన్ని, దేశ భద్రతను కాపాడుతూ కేంద్ర ప్రభు త్వం ముందుకు సాగుతోందనీ అన్నారు.గత ప్రభుత్వాల హయాం లో అనేక రాష్ట్రాల్లో అనేక పేపర్లు లీక్ అయినప్పటికీ, అనేక ఆరోపణలు వివా దాలు వచ్చినప్పటికీ దోషు లను పట్టుకోలేదు చట్ట పరమైన చర్యలు తీసుకోలే దు. విద్యార్థుల విశ్వాసాన్ని చూరగొనే విధంగా చర్యలు తీసుకోలేదని, అప్పటి విద్యాశాఖ మంత్రులు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయలేదని విమర్శించారు. అయితే నరేంద్ర మోదీ నాయకత్వం లోని ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలు, దేశ ప్రయో జనాలకే అత్యంత ప్రాధా న్యత ఇస్తూ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తోం దని ఆయన పేర్కొన్నారు.రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన వంటి ప్రతి రంగంలో కేంద్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందనితెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి బీజేపీకి అధికారం ఇచ్చిన రాష్ట్రాల్లో అభివృద్ధి, పార దర్శక పరిపాలన కొనసాగు తోందని ఆయన అన్నారు.రాబోయే తెలంగాణ ఎన్ని కల్లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయక త్వంపై విశ్వాసం ఉంచి బీజేపీకి అవకాశం కల్పించా లని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగా ణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే విద్య, ఉపాధి, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సంక్షేమం, పారదర్శక పరిపాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్తా మని అన్నారు.

## పథకం ప్రకారం మహిళా హత్య నిందితుల అరెస్ట్ ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూలై 27:నగల కోసం ఒక మహిళను పథకం ప్రకారం హత్య చేశారని నిందితుల ను సోమవారం అరెస్ట్ చేశా మని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు.విలేకరుల సమా వేశంలో వివరాలు వెల్లడిం చారు.మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాదవ రావుపల్లి గ్రామానికి చెంది న గొౌయికల శాంతమ్మ (45) అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల15న మద్దూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.దర్యాప్తులో భాగంగా మృతురాలి వద్ద ఉన్న బంగారు నగలను దోచుకోవాలనే ఉద్దేశంతో ఎ 1 జోగు రాజు, ఎ 2 బడుగుల భాస్కర్, ముందుగానే పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఈ నెల12న శాంతమ్మను ఫోన్ ద్వారా మద్దూర్కు రప్పించి, మోటార్ సైకిల్పై జాజాపూర్ చెరువు సమీ పంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి, మద్యం సేవించిన అనంతరం ఆమెతో శారీర కంగా కలిసి, చున్నీతో గొంతు బిగించి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందనీ తెలిపారు.హత్య అనంతరం మృతు రాలి వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, సెల్ ఫోన్, పర్సు, ఆధార్ కార్డు ను తీసుకుని, ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతో వాటిని బోరు కేసింగ్లో పడవేశారు. అనంతరం బంగారు నగలను నారా యణపేటలో విక్రయించి వచ్చిన నగదును ఇద్దరూ పంచుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు.నిందితుల వద్ద నుంచి ఒక తులం బంగారు ఆభరణాలు (కమ్మలు, మ్యాట్లీలు, పుస్తెల గుండ్లు), 50 తులాల వెండి ఆభరణాలు (కడియాలు, పట్టీలు), రూ.50,000 నగదు, నేరానికి ఉపయో గించిన రెండు మోటార్ సైకిళ్లు, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే దొంగిలించిన బంగారు నగలను కొను గోలు చేసిన జాజాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ ఎ 3ను కూడా అరెస్ట్ చేసి, ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరు పర్చి రిమాండ్కు తరలించి నట్లు తెలిపారు.ఈ కేసును డీఎస్పీ ఎన్. లింగయ్య పర్యవేక్షణలో అత్యంత సమర్థవంతంగా ఛేదించిన కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్ఐ బి. శ్రీనివాసులు, ఏఎస్ఐ బాలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు పెంటయ్య, గోపాల్, బి. రాజు, పోలీసు కానిస్టేబుళు పుల్చా నాయక్, నాగమల్లయ్య, పరందాములు, సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూజిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. నేరాలను అరికట్ట దంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమా నాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరారు.

## డి ఎస్ బాయ్స్ హాస్టల్ సేవలు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం అందించాలి..

కట్టెల శివ ఆధ్వర్యంలో డి ఎస్ బాయ్స్ హాస్టల్ చైర్మన్ చిత్రం శ్రీనివాస్కు ఘన సన్మానం..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ . నల్లగొండ పట్టణంలోని డి ఎస్ బాయ్స్ హాస్టల్ నూతనంగా ప్రారంభమైన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ ఆధ్వర్యంలో హాస్టల్ చైర్మన్ చిత్రం ధనలక్ష్మి,శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కట్టెల శివ మాట్లాడుతూ...డి ఎస్ బాయ్స్ హాస్టల్ మరింత అభివృద్ధి చెందుతూ విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా హాస్టల్లో ఉండే విద్యార్థులకు మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. నల్గొండ పట్టణంలో ఇంటర్ డిగ్రీ పాలిటెక్నిక్ చదివే విద్యార్థులు 93982 61484 కి కాల్ చేసి అడ్మిషన్ పొందగలరు ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది కార్యక్రమంలో ఎండీ జానిమియా రిటైర్డ్ వార్డెన్, బొర్ర యుగేందర్ , ఈగల సూర్య, బైరు సైదులు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బొగరి రామకృష్ణ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రహ్మారెడ్డి..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి అన్నారు, సోమవారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో పర్యటించిన ఆయన,ముందుగా జిల్లా కమిటీ,నాగార్జునసాగర్ కమిటీ, జర్నలిస్ట్ ఫోరం సభ్యులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం నాగార్జునసాగర్ లోని తన నివాసంలో స్థానిక ఉద్యమకారుల తో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు,ఈ సందర్భం గా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారుల ఆశయాలను సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలి ఇప్పటికే పలువురు ఉద్యమకారు లు మరణించగా అనారోగ్యం తో ఉద్యమ కారుల జీవితాలు కోల్పోతున్నారు,ఇప్ప టికైనా ప్రభుత్వం గుర్తించి,అర్హులైన ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డు ,,సంక్షేమ పథకాలు అందించాలని కోరారుఅనంతరం రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు సిరికొండ మధు,జిల్లా కార్యదర్శి చెంగలి జంగన్న,మాట్లాడుతూ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలన్నింటినీ ఉద్యమకారు లందరికీ తక్షణమే అమలు చేయాలి 250 గజాల ఇంటి స్థలం,25 వేల పెన్షన్, మెరుగైన వైద్యం కోసం హెల్త్ కార్డులు,బస్సు సదుపాయం రాష్ట్రవ్యాప్తంగా,అలాగే ట్రైన్ సదుపాయం అందించాలని కోరారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు ,జర్నలిస్టు ఫోరం జిల్లా నాయకులు ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చిన ఇతర హామీలను కూడా తక్షణమే అమలు చేయాలని , ఎలక్షన్ల సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కె.కె.ఉద్యమ గుర్తింపు కార్డు కమిటీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల అధ్యక్షులు చెరుకుపల్లి వాసు, ప్రధాన కార్యదర్శి ఊర శ్రీను,నందికొండ పట్టణ ప్రధాన కార్యదర్శి బూసరాజుల కృష్ణయ్య,నాయకులు చంద్రయ్య, జర్నలిస్ట్ ఫోరం నాయకులు కోడా అప్పారావు, యోబు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మేరామా యాడి గుడిలో చోరీ రెండు హుండీలను పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లిన దుండగులు

6 నెలల వ్యవది లో రెండోసారి చోరి

ఆదివారం నాడు ఘనంగా బోనాలను ఉత్సవాలు నిర్వహించిన తండావాసులు

తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న తండావాసులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఇటీవలే నూతనంగా నిర్మించిన బంజరుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మేరమాయాడి గుడిలోని రెండు హుండీలను గుర్తు తెలియని దుండగులు సోమవారం తెల్లవారుజామున దాదాపు 3 గంటల సమయంలో రెండు గుండెలను పగులగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. ఇలా హుండీని దొంగతనం చేయడం దాదాపు ఆరు నెలల ముందు ఫిబ్రవరి నెలలో ఒకసారి రెండు హుండీలను పగలగొట్టిన గుర్తుతెలియని దుండగులు మరోసారి ఈరోజు రెండు హుండీలను పగులగొట్టి నగదును ఎత్తుకెళ్లడం జరిగింది. ఆదివారం రోజు ఘనంగా సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారు మరియు మేరమయాడి యొక్క బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్న తర్వాత రోజునే ఇలా గుడిలో దొంగతనం జరగడం వలన భక్తులు తండవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఉన్నతాధికారులు స్పందించి మరోసారి ఇలాంటి ఘటనలు పునవృతం కాకుండా చూడాలని తండావాసులు గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్ నగర్ మున్సిపాలిటీ రెండో వార్డులో పోచమ్మ గుడి దేవాలయం వద్ద గత వారం ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవంలో కాలనీవాసులు గుడి ఆవరణలో సీసీ రోడ్డు నిర్మించాలని కోరడం జరిగింది. ఈరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సి సి రోడ్డు పనులను ప్రారంభించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బచ్చలి నరేష్, చందు లాల్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, నేతలు, తంగడపల్లి శంకర్, కత్తి చంద్రశేఖరప్ప, జుట్టు అనిల్, మేకల వెంకటేష్, బచ్చలి రమేష్, ప్రవీణ్, శ్రీనివాస్,శంకరయ్య, రామచందర్ , రమేష్, తిరుపతి గౌడ్, యాదయ్య,రంగన్న, చంద్రకళ, జయమ్మ, నిర్మల, యశోద, అనసుయ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతతో పరిష్క రించాలి కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 27:ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదు లు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీ లు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా సత్వరం పరిష్కరిం చాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటి కప్పుడు పరిశీలించి వెంట నే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొ న్నారు.

## అభివృద్ధి పనుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 27:జిల్లాలో వివిధ శాఖలలో కొనసాగుతున్న కార్యక్ర మాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా అధికారులకు పలు కీలక సూచనలు చేశా రు. ప్రత్యేక ఓటరు జాబి తా సవరణ లో భాగంగా పూరించిన ఎన్యూమరేషన్ పత్రాల రేషనైలేజేషన్ ప్రక్రి యను పూర్తి చేయాలని సూచించారు.రాబోయే రెండు రోజుల పాటు తహ సీల్దార్లు ఈ పనిపైనే పూర్తి స్థాయిలో దృష్టి సారించాల న్నారు.ప్రతి సూపర్వైజర్ క్షేత్రస్థాయిలో ఉండి పనుల ను పర్యవేక్షించాలని తెలి పారు.అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబి తా నుంచి తొలగించబ డకుండా ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ఆమె స్పష్టం చేశా రు. గ్రామాలలో కొనసాగు తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై పంచాయ తీ వారీగా సమీక్ష నిర్వహిం చాలని ఆదేశించారు. రోజూ వారి పురోగతిపై నివే దిక సమర్పించాలని వీడి యో కాన్ఫరెన్స్ లో ఎంపీడీ వోలకు సూచించారు.ఎల్ నినో ప్రభావం అధికం గా ఉండే ఆస్కారం ఉందని ఆమె తెలిపారు. జిల్లా కు 1,144 ఫామ్ ఫౌండ్ లక్ష్యం విధించారని, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం రెండు ఫామ్ ఫౌండ్ గ్రౌండ్ చేయాలని సూచించా రు.అవసరమైతే వెంటనే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.వీ బీ జీ రామ్ జీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పా రు. ప్రస్తుతం డెంగ్యూ ప్రభా వం ఉన్నందున అధికారు లు అప్రమత్తంగా ఉండాల న్నారు. అడపాదడపా కురు స్తున్న వర్షాల కారణంగా దోమల వ్యాప్తికి ఎక్కువ అవకాశం ఉన్నందున నివా రణ చర్యలు చేపట్టాల న్నారు.మన ఇల్లు -- మన ఆరోగ్యం" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అధికారు లను ఆదేశించారు. ఆ కార్య క్రమ ఫోటోలను జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కి పంపించాలని సూచించారు. దోమల లార్వా నిర్మూలన చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు.ఫీవర్ సర్వే పై వైద్య, ఆరోగ్య శాఖ అధి కారులు నివేదిక ఇవ్వాల న్నారు. ప్రస్తుత సీజన్ అత్యంత కీలకమైనందున అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలన్నారు. సీఎం ప్రజావాణి ద్వారా వచ్చిన అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులు వచ్చే వారం లోపు పరిష్క రించాలని రెవెన్యూ అదన పు కలెక్టర్ శ్రీను ఆదేశించా రు.ఈ సమావేశంలో డీ ఆర్ వో రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ,డీ పీ వో వెంకట్ రాములు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 27:జిల్లాలో వివిధ శాఖలలో కొనసాగుతున్న కార్యక్ర మాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా అధికారులకు పలు కీలక సూచనలు చేశా రు. ప్రత్యేక ఓటరు జాబి తా సవరణ లో భాగంగా పూరించిన ఎన్యూమరేషన్ పత్రాల రేషనైలేజేషన్ ప్రక్రి యను పూర్తి చేయాలని సూచించారు.రాబోయే రెండు రోజుల పాటు తహ సీల్దార్లు ఈ పనిపైనే పూర్తి స్థాయిలో దృష్టి సారించాల న్నారు.ప్రతి సూపర్వైజర్ క్షేత్రస్థాయిలో ఉండి పనుల ను పర్యవేక్షించాలని తెలి పారు.అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబి తా నుంచి తొలగించబ డకుండా ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ఆమె స్పష్టం చేశా రు. గ్రామాలలో కొనసాగు తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై పంచాయ తీ వారీగా సమీక్ష నిర్వహిం చాలని ఆదేశించారు. రోజూ వారి పురోగతిపై నివే దిక సమర్పించాలని వీడి యో కాన్ఫరెన్స్ లో ఎంపీడీ వోలకు సూచించారు.ఎల్ నినో ప్రభావం అధికం గా ఉండే ఆస్కారం ఉందని ఆమె తెలిపారు. జిల్లా కు 1,144 ఫామ్ ఫౌండ్ లక్ష్యం విధించారని, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం రెండు ఫామ్ ఫౌండ్ గ్రౌండ్ చేయాలని సూచించా రు.అవసరమైతే వెంటనే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.వీ బీ జీ రామ్ జీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పా రు. ప్రస్తుతం డెంగ్యూ ప్రభా వం ఉన్నందున అధికారు లు అప్రమత్తంగా ఉండాల న్నారు. అడపాదడపా కురు స్తున్న వర్షాల కారణంగా దోమల వ్యాప్తికి ఎక్కువ అవకాశం ఉన్నందున నివా రణ చర్యలు చేపట్టాల న్నారు.మన ఇల్లు -- మన ఆరోగ్యం" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అధికారు లను ఆదేశించారు. ఆ కార్య క్రమ ఫోటోలను జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కి పంపించాలని సూచించారు. దోమల లార్వా నిర్మూలన చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు.ఫీవర్ సర్వే పై వైద్య, ఆరోగ్య శాఖ అధి కారులు నివేదిక ఇవ్వాల న్నారు. ప్రస్తుత సీజన్ అత్యంత కీలకమైనందున అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలన్నారు. సీఎం ప్రజావాణి ద్వారా వచ్చిన అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులు వచ్చే వారం లోపు పరిష్క రించాలని రెవెన్యూ అదన పు కలెక్టర్ శ్రీను ఆదేశించా రు.ఈ సమావేశంలో డీ ఆర్ వో రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ,డీ పీ వో వెంకట్ రాములు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే లక్ష్యం

ఆగస్టు 10న జరిగే 'జైల్ భరో'ను విజయవంతం చేయాలి : సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 27: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న నిర్వహించనున్న 'జైల్ భరో' కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.సోమవారం కారేపల్లిలో రేగళ్ల మంగయ్య అధ్యక్షతన జరిగిన సీపీఎం సింగరేణి మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కార్మికుల హక్కులను బలహీనపరిచే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి, గతంలో అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మికుల హక్కులను హరించే విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించకపోవడం, విద్యుత్ చట్ట సవరణల పేరుతో రైతులపై అదనపు భారం మోపే ప్రయత్నాలు రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, మండల ఇన్చార్జి కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, మండల కమిటీ సభ్యులు ఎండి ఇస్మాయిల్, కేసగాని ఉపేందర్, ముండ్ల ఏకాంబరం, అజ్మీర్ శోభన్బాబు, కల్తి రామచంద్రరావు, జి. వెంకన్న, తుమోజు రామ్మూర్తి, కరపాటి సీతారాములు, ఎజు రత్నం, సురభాక సర్వయ్య, బానోత్ కిషన్, దార్ల బాబు, శేఖర్, ధరావత్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన




లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అదనపు గదులను నిర్మించాలి ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, నూతన గదుల నిర్మాణాన్ని చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ నాయకులు నవీన్, పవన్, వినయ్, విష్ణు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, వారి సమస్యలను అధికారులతో కలిసి తెలుసుకున్నరూ.పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుండి వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ప్రజల సమస్యలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే మా లక్ష్యమని ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టం చేస్తున్నామని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు

## మాట నిలబెట్టుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు



లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం... ముందుగా తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించి ఉద్యమ కారులకి ప్రభుత్వం మీనిఫెస్టోలో పెట్టిన హామీలని కమిటీ ధ్వారా కాలయాపన లేకుండా అమలు చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యదర్శి సోమారపు వీరాస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులకి ఇచ్చిన హామీలు అమలుకోసం ఉద్యమకారులని గుర్తించడం కోసం ఎని కమిటీ వేయడం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మహబూబాబాద్ జిల్లా ఉద్యమ కారుల పక్షాన కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు సమావేశం ఏర్పాటు చేసుకోనైనది గణేష్ మాట్లాడుతూ కేకే కమిటీ ఆగస్టు 30 తారీకు లోపు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కాలయాపన చేయకుండా 15 తారీకు లోపు అమలు చేయాలి లేనిపక్షంలో స్వరాష్ట్రం కోసం ఎలా అయితే ఉద్యమాలు చేశామో వంట వార్పు రాస్తారోకోలు బందులు లాంటి కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు,, రాష్ట్ర కార్యదర్శి సోమారాపు వీరాస్వామి,జిల్లా ప్రధానకార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దండెం వెంకన్న,కళాకారుల సంగం రాష్ట్ర అధ్యక్షులు బెజ్జం ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి రామారవు, జిల్లా కార్యదర్శి కొడిటి వెంకన్న, జిల్లా యూత్ అధ్యక్షులు బందెల ప్రశాంత్, తొర్రుర్ ఉద్యమకారులు వెంకన్న, బయ్యారం మండల అధ్యక్షులు అడిదెల వీరభద్రం, బయ్యారం ప్రధానకార్యదర్శి గుండాగాని రామానాదం, సహాయ కార్యదర్శి వన్నం రామారావు, భీమనపల్లి యాదగిరి, గుండాల శ్రీనివాస్,చింత కృష్ణ, బాబూలాల్, జెతూ,తదితరులు పాల్గొన్నారు

## పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు.....

మంగపేట మండలం బిఆర్ఎస్ నాయకులు...



- ములుగు. జిల్లా. మంగపేట (లోకల్ గైడ్ )- తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మంగపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు. కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజాసేవలోకి రావాలని మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు. తాటి కృష్ణ మాట్లాడుతూ. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని. నల్లబెల్లి జడ్పిటిసి గా నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలందించారని అన్నారు. ప్రస్తుతం హైదరాబాదులో చికిత్స పొందుతున్న ఆయన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహంతో త్వరగా కోలుకోవాలని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు. కార్యకర్తలు. దేవస్థాన పూజారులు పాల్గొన్నారు....

## పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి న్యూ ఢిల్లీ: దేశ పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం లోక్ సభలో ప్రశ్నించారు. దేశంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలైన హిల్ స్టేషన్లు, తీర ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలపై ఎలాంటి దృష్టి పెట్టారో వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన, నీటి కొరత వంటి సమస్యల నివారణ బాధ్యత ప్రధానంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగాలదేనని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించే సమయంలో పర్యాటక ప్రాంతాల సామర్థ్యాన్ని అంచనా వేయాలని, రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, దీనికోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిపారు.హోటళ్లకు పర్యావరణ మార్గదర్శకాలుస్వచ్ఛంద వర్గీకరణ పథకం కింద 1 నుండి 5-స్టార్ హోటళ్లు మురుగునీటి శుద్ధి మొక్కలు (ఎస్టీపీ), వర్షపు నీటి సేకరణ, వ్యర్థాల నిర్వహణ, వాయు-నీటి కాలుష్య నివారణ వంటి పర్యావరణహిత పద్ధతులు పాటించేలా మార్గదర్శకాలు జారీ చేశామని పేర్కొన్నారు.పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి 'ట్రావెల్ ఫర్ లైఫ్' కార్యక్రమం పర్యాటక వ్యాపార రంగంలో పర్యావరణ బాధ్యతను పెంపొందించడానికి 'ట్రావెల్ ఫర్ లైఫ్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు. తక్కువ ప్రసిద్ధి చెందిన ప్రాంతాలపై అవగాహన కల్పించేందుకు 'దేఖో అప్నా దేశ్' చొరవను క్రియాశీలకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వదేశ్ దర్శన్, స్వదేశ్ దర్శన్ 2.0, సీబీడీడీ, ప్రసాద్ వంటి ప్రతిష్టాత్మక పథకాల ద్వారా పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, భద్రత, పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి వివరించారు.

## దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వీడాలి స్వేచ్ఛ వికలాంగుల సంఘం ఆందోళన



సిద్దిపేట, జూలై 27( లోకల్ గైడ్): దివ్యాంగుల సమస్యల పట్ల అధికారులు చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిద్దిపేట స్వేచ్ఛ వికలాంగుల సంఘం నాయకులు ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తమ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం దివ్యాంగుల కోసం అందిస్తున్న ప్రత్యేక వాహనాలను అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులకు కేటాయిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే స్పందించి, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు.

## ఇప్పపువ్వు లడ్డు నాణ్యత పై దృష్టి పెట్టాలి..

### - ములుగు జిల్లా కలెక్టర్. బొర్కాడే హేమంత్ మహాదేవరావు..




- ములుగు జిల్లా( లోకల్ గైడ్)- ములుగు కలెక్టరేట్ ఆవరణంలో పోట్లాపూర్ గ్రామానికి చెందిన సీత స్వయం సహాయక సంఘం ఏర్పాటు చేసిన ఇప్పపువ్వు లడ్డు స్టాల్ ను సోమవారం ములుగు జిల్లా కలెక్టర్. బొర్కాడే హేమంత్ మహాదేవరావ్ సందర్శించారు. లడ్డు తయారీ విధానం. ముడి పదార్థాల సేకరణ. విక్రయాలపై ఆరా తీశారు. నాణ్యత ప్రమాణాలు. పరిశుభ్రత. రుచికి. ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తులు తయారు చేయాలని మహిళా సంగం సభ్యులకు సూచించారు....

## పేరూరు గోదావరిలో మునిగి వ్యక్తి మృతి



**వాజేడు, లోకల్ గైడ్ :-ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గౌరారపు రామచంద్రం (55) ఆదివారం గోదావరి నదిలో మునిగి మృతి చెందాడు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం రామచంద్రం ఆదివారం మధ్యాహ్నం చేపలు పట్టేందుకు అయ్యవారిపేట సమీపంలోని గోదావరి నది తీరానికి వెళ్లాడు.అక్కడ స్నానం చేసేందుకు నదిలోకి దిగగా లోతు అంచనా వేయలేక నీటిలో మునిగిపోయాడు.సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో గాలించి మృతదేహాన్ని వెలికితీశారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ తెలిపారు.**

## కలిసికట్టుగా స్ఐర్ పై దృష్టి సారించాలి గడప గడపకు వెళ్ళి ఓటరును ఓటరు జాబితాలో చేర్చాలి

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 27 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు బూత్ లెవెల్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో స్ఐర్ పై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేవిజయరమణ రావు సమీక్ష సమావేశంనిర్వహించారు.సర్వసభ్య సమావేశం అనంతరం జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు గల రోడ్డు వెడల్పు జరగనున్న రోడ్డును వ్యాపారస్తులను కలుస్తూ పరిశీలించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు ముందుగాదేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్, జీవితాంతం భారతమాత సేవకే అంకితమైన మహోన్నత వ్యక్తి , మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో కలిసికట్టుగా స్ఐర్ పై దృష్టి సారించాలని 36 వార్డులో స్ఐర్ కార్యక్రమంపై ప్రతి ఒక్క కౌన్సిలర్, వార్డ్ ఆఫీసర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అవసరమైతే వార్డులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయించాలని మున్సిపల్ కమిషనర్ కి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు.పట్టణంలోని ప్రధాన రోడ్డు అయిన జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు గల 300 మీటర్ల రోడ్డును వ్యాపారస్తుల కోరిక మేరకు 55 ఫీట్ల వెడల్పు చేయడం జరుగుతుందని దీనికి అందరూ సహకరించాలని కోరారు.రోడ్డు వెడల్పు చేసిన తరువాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ అన్ని హంగులతో పాత రోడ్డు సుందరంగా తీర్చిదిద్దుతామని వ్యాపారస్తుల వ్యాపారం మరింత మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఓటర్లను ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని రేపటి నుండి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గడువు తేదీ వరకు పూర్తి స్థాయిలో స్ఐర్ కార్యక్రమాన్ని శ్రద్ధతో పూర్తి చేయాలని సూచనలు చేశారు. తానే స్వయంగా మున్సిపల్ పరిధిలో స్ఐర్ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చెర్మన్ నుగుల్లా మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, పట్టణ కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోం గార్డుల సంక్షేమమే ప్రాధాన్యం క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి: సీపీ రష్మి పెరుమాళ్



సిద్దిపేట, జూలై 27( లోకల్ గైడ్): సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోం గార్డులతో పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ సోమవారం ప్రత్యేక ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోం గార్డుల విధి నిర్వహణను సమీక్షించిన సీపీ, క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుత సేవలపై కీలక సూచనలు చేశారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి హోం గార్డు విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో హోం గార్డుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.హోం గార్డుల సంక్షేమానికి పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, వారి వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సీపీ రష్మి పెరుమాళ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కార్తీక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్‌లో సభ్యురాలిగా గుత్తుల ధనలక్ష్మి చేరిక




భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :భద్రాచలం పట్టణంలోని కొత్తపేట కాలనీకి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు గుత్తుల ధనలక్ష్మి సోమవారం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించి, అసోసియేషన్‌లో సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎస్. రాజబాబు, టి. దాసు, బి. శ్యామసుందర్ రావు, గౌరవ అధ్యక్షులు సుబ్బయ్య చౌదరి తదితరులు శ్రీమతి ధనలక్ష్మికి సభ్యత్వ పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు పరస్పర సహకారం, సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వేదికగా నిలుస్తోందని సంఘం నాయకులు పేర్కొన్నారు. ధనలక్ష్మి చేరికతో అసోసియేషన్‌కు మరింత బలం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా కలాం సేవలు యావత్ దేశానికి స్ఫూర్తి .

--- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .

వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 28:భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సంద ర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. సోమవారం మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం వర్ధింతి సందర్భంగా ఆయన కలాం సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ కలాం భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని ఆయన గుర్తు చేశారు. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన జీవితం ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.యువత పెద్ద కలలు కనాలని, వాటిని కృషి, పట్టుదలతో సాకారం చేసుకోవాలని డాక్టర్ కలాం అందించిన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు. దేశ రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పురోగతి పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, జూలై - 27లోకల్ గైడ్ నగరంలో అమృత్ 2.0 పథకం ద్వారా 100 కోట్ల నిధులతో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పురోగతి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో వరద గండం లేకుండా, చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఖానాపురం చెరువు ఎగువనుండి దంసలాపురం చెరువు వరకు ఉన్న అన్ని మునిసిపల్ డ్రైన్ల ద్వారా వచ్చే మురుగు నీరు వరద కాలువ ద్వారా చెరువులను చేరి కలుషితం చేయడంతో ధాంసాలాపురం చెరువులో చేపలు చనిపోతున్నాయి. అన్ని మురుగు నీటి డ్రెయిన్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తో అనుసంధానం చేసి మురుగు నీటి శుద్ధి కేంద్రానికి తరలించి శుద్ధి చేస్తారు. శుద్ధి చేసిన నీరు పునర్వినియోగం చేయగా మిగిలిన నీరు చెరువులోకి చేరుతుంది. గడిచిన సంవత్సరాలలో ఖానాపురం చెరువు అలుగు వరద పోటెత్తగా అనేక డివిజన్లు ముంపుకు గురయ్యాయని మంత్రి అన్నారు. నగరంలో వర్షాల వరద నీటిని తరలించేందుకు 250 కోట్లతో వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. వాకర్స్ కి ఆరోగ్యం మరియు ఆహ్లాదకరంగా ఉండేందుకు రెండు లకారం చెరువుల మధ్యలో నాలా సుందరీకరణ పనులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు ఖమ్మం నగరానికి తాగు నీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి అన్నారు. కృష్ణా నది నీళ్లు సరఫరా కానీ పక్షంలో గోదావరి నీళ్లను నాగార్జున సాగర్ కెనాల్ కు తరలించి తాగునీటి సమస్యను పరిష్కారం చేయనున్నామన్నారు. గోదావరి జలాలు మున్నేరు వరకు తరలించామని తెలిపారు.ఖమ్మం నగరంలో తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. 200 కోట్లతో యూఐడీఎఫ్ పథకం ద్వారా తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా, 25 మిల్లియన్ లీటర్లతాగు నీటి ట్రీట్మెంట్ ప్లాంట్, 24 కొత్త వాటర్ ట్యాంకులు, 100 కిలోమీటర్ల పైపు లైన్లు, 23,000 కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వబడతాయి, 4 జోన్లలో 24 గంటలు తాగునీటి సరఫరా చేయబడుతుందిమరియు పూర్తి ఆటోమేషన్ విధానంలో యూఐడీఎఫ్ పథకం ద్వారా రక్షిత తాగునీరు సరఫరా చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగు నీటి పథకం , అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, ఏఈలు , నవ్యజ్యోతి, దివ్య మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా కలాం సేవలు యావత్ దేశానికి స్ఫూర్తి .

--- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .

వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 28:భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సంద ర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. సోమవారం మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం వర్ధింతి సందర్భంగా ఆయన కలాం సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ కలాం భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని ఆయన గుర్తు చేశారు. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన జీవితం ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.యువత పెద్ద కలలు కనాలని, వాటిని కృషి, పట్టుదలతో సాకారం చేసుకోవాలని డాక్టర్ కలాం అందించిన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలవాలన్నారు. దేశ రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, జూలై- 27: లోకల్ గైడ్:ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు.రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కే. సక్కుబాయమ్మ గ్రామ సర్వే నెంబర్ 257/ఏఏ లో ఉన్న 5 ఎకరాల 26 గంటలకు జారీ చేసిన నాలా అనుమతిని రద్దుచేసి ఈ పాస్ పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామ పాలకవర్గ సభ్యులు తమ గ్రామంలో రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న అంబేద్కర్ విగ్రహం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వం స్థలంలో సురక్షితంగా మార్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపీడీవో ఖమ్మం రూరల్ మండలానికి తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పి.డి.ఎస్.యూ. ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు పరుపులు, బెడ్లు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సీహెచ్. రామ్మూర్తి , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ విజేతగా తెలంగాణ జట్టు.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అభినందనలు



లోకల్ గైడ్. ఖమ్మంకెప్టెన్ గా వ్యవహరించిన ఖమ్మం జర్నలిస్ట్ మానుకొండ రవికిరణ్‌కు ప్రశంసలుఖమ్మం:ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లయోలా కాలేజీ మైదానంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల జట్టుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు.ఈ టోర్నీలో తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి అద్భుత ప్రతిభతో విజయాన్ని అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంటీవీ ప్రతినిధి మానుకొండ రవికిరణ్‌ను ఎంపీ ప్రత్యేకంగా ప్రశంసించారు. మన ఖమ్మం జిల్లాకు చెందిన జర్నలిస్ట్ సారథ్యంలో తెలంగాణ జట్టు ఛాంపియన్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు.ఇలాంటి క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందించడంతో పాటు, జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరియు రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేస్తాయని స్పష్టం చేశారు.

# భవిష్యత్తు తరాల మనుగడ కోసం పంట మార్పిడి విధానం తప్పనిసరి.




లోకల్ గైడ్ మహబూబాబాద్ప్రాజెక్టు వైవిధ్యం అమలు, ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.సోమవారం మహబూబాబాద్ పట్టణం ఏటిగడ్డ తండ రైతు వేదికలో విత్తనమేళ ప్రారంభించిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ తో కలిసి జిల్లాలో ప్రాజెక్టు వైవిధ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ కంపెనీల ప్రతినిధులు ఏర్పాటు చేసిన విత్తనాల స్టాల్స్ ను సందర్శించారు, రైతులతో స్వయంగా మాట్లాడి ప్రత్యామ్నాయ ప్రణాళికకు అనుగుణంగా విత్తనాలను (సీడ్స్) ను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సూపర్ ఎల్ నినో ప్రభావం వలన ప్రస్తుత వర్షాలు చాలా తక్కువగా ఉన్నాయని, ఎస్సారెస్పీ, ఇతర నీటి వనరులు కూడా అందుబాటులో లేనందున రైతులు కొంత ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతుందని, ఇట్టి విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ పంట మార్పిడి వైపు అడుగులు వేసి ఆరుతడి పంటలు, కూరగాయల పంటలు సాగు చేస్తే రైతులకు అధిక దిగుబడి లాభాలు కూడా వస్తాయని కోరారు, ప్రతి రైతు తనకు ఉన్న భూమిలో సాధ్యమైనంత వరకు నీటి కుంట (పంట కుంట)ను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నీటి వనరులు అందుబాటులో ఉంటాయని సూచించారు, తాను కూడా తన వ్యవసాయ క్షేత్రంలో పంట కుంట ఏర్పాటు చేసి కూరగాయలు, ఆకుకూరల పంటలను పండిస్తానని, కేవలం సేంద్రీయ ఎరువులతో తన కుటుంబానికి సరిపోయే మాత్రమే వరి వేసుకుంటానని తెలిపారు, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ సేంద్రియ ఎరువులు పంట మార్పిడి విధానం తదితర వ్యవసాయం కు సంబంధించిన అన్ని అంశాలను తెలియపరచడం జరుగుతుందని ప్రతి ఒక రైతు ప్రభుత్వం సూచించిన పంటలను వేసుకుని అధిక లాభాలు పొందాలని ఆయన కోరారు.

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ

### ప్రస్తుత సూపర్ ఎల్ నినో వాతావరణ నేపథ్యంలో

జిల్లాలో ఆరుతడి పంటలు, కూరగాయల పంటల ప్రోత్సాహం, తక్కువ నీటితో ఎక్కువ సాగు రైతులకు సుస్థిర వ్యవసాయం ఆహార భద్రత, వరి, పత్తి, మిరప, మక్క జొన్న పంటలు కాకుండా తక్కువ నీటి ద్వారా పండే ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేయాలని అందుకోసం జిల్లాలో ప్రాజెక్ట్ వైవిధ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లాలో పంట మార్పిడి విధానం ద్వారా వ్యవసాయ, ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖల ద్వారా గ్రామ గ్రామన విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించి మండల స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, హార్టికల్చర్ అధికారులు రైతు వేదికలలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రస్తుతం వేయవలసిన పంటల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం సూచించిన ప్రకారం వ్యవసాయ శాఖ అధికారుల నుండి సమాచారం సేకరించి కూరగాయలు,ఆకుకూరలు, ఆరుతడి పంటలు,సాగు చేయాలని కోరారు. అధికంగా వరి పండించడం వలన, అధిక యూరియా వాడకం, కాన్సర్ రావడం, భూసారం కోల్పోవడం, అవసరం కంటే ఎక్కువ మిల్లుల ఏర్పాటు, బీహార్, చత్తీస్గఢ్ నుండి హమాలీలను రప్పించుకోవాల్సిన అవసరాలు, రవాణా, నిలువ చేసే గోడౌన్ ల విషయాలలో పలు సమస్యలు ఎదుర్కుంటున్నామని తెలిపారు. పసుపు, వేరు శనగ విస్తీర్ణం తగ్గడం వలన పరిశ్రమలు మూత పడి చాలా మంది ఉపాధి కొల్పయారని తెలిపారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలైన అపరాలు, చిరు ధాన్యాలు, నూనె గింజలు, ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, మునగ, ఉల్లి వంటి పంటలు సాగు చేయడం వలన రైతుకు ఆదాయం తో పాటు పలు పరిశ్రమలు ఏర్పాటు జరిగి ఎంతో మంది ఉపాధి కలిగే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. ప్రతి రైతు మనస్ఫూర్తిగా పంట మార్పిడి విధానం వైపు మొగ్గు చూపాలని భవిష్యత్తు తరాల మనుగడ ఆరోగ్యం కోసం ఇతర పంటలు పెసర్లు, వేరుశనగ, కూరగాయలు, చిరుధాన్యాలు, తదితర పంటల సాగును స్ఫూర్తితో కొనసాగించాలని సూచించారు. విబిజి రామ్ జి పథకం లో 5 ఎకరాల లోపు ఉన్న రైతులు పంట కుంటలు (నీటి కుంటలు) ఏర్పాటు చేసుకోవాలని అలాగే మునగ తోటల పెంపకం కూడా సదరు పథకం ద్వారా నాటు కోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వరి పండించడం ద్వారా ఎక్కువగా ఉపయోగం లేదని మూడు పూటలా భోజనాలు చేస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు, ప్రతి ఊరిలో అన్ని రకాల పంటలు పండించడం ద్వారా గ్రామం సుభిక్షంగా ఉంటుందన్నారు,జిల్లాలోని సుమారు 2 లక్షల పైచిలుకు రైతులు ఉన్నారని డిమాండ్ కనుగుణంగా వారు కూడా సమిష్టి సమన్వయం (సిండికేట్ అయ్యి) డిమాండు ఉన్న పంటలను పండించి అధిక లాభాలు పొందాలని కోరారు, జిల్లాలో సరిపడా విత్తనాలు సిద్ధం చేయడం జరుగుతుందని కొన్ని విత్తనాల కోసం ప్రభుత్వం సబ్సిడీ విధానం కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక రైతు ఈ సబ్సిడీలను వినియోగించుకోవాలని, మార్పు కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు,సమాజం ఆరోగ్యంగా ఉండాలి అంటే రైతు బాధ్యతాయుతంగా ఆరోగ్యకరమైన పంటలు పండించాలని ఆమె కోరారు,అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన రైతులతో ఆరుతడి పంటలు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు,ఈ సమావేశంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, స్థానిక సర్పంచులు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీజేఎంయూ లక్ష్యం -- రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్

అశ్వారావుపేట నియోజకవర్గ సమావేశాన్ని ఆగస్టు 15 లోపు నిర్వహించాలని ఆదేశం




లోకల్ గైడ్ : ఖమ్మంఖమ్మంలోని టీజేఎంయూ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ కమిటీల సమావేశాలను త్వరితగతిన నిర్వహించాలని, ఆయా సమావేశాల్లో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు పదవీ బాధ్యతలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం టీజేఎంయూను ఏర్పాటు చేశామని, ఈ యూనియన్ ఎన్‌యూజే (ఐ) అనుబంధంగా పనిచేస్తోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమిష్టిగా పనిచేసి జిల్లా వ్యాప్తంగా యూనియన్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, జిల్లా కోశాధికారి ఎం.ఎం. కుమార్, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 15 లోపు అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ రాఘవేంద్ర, అశ్వారావుపేట అధ్యక్షులు నూనె హనుమంతరావు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించి, నూతన సభ్యత్వ నమోదు, పదవీ బాధ్యతల అప్పగింత కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అశ్వారావుపేట డివిజన్, మండల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులు, రిపోర్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టీజేఎంయూ సభ్యత్వాన్ని పొందడంతో పాటు, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## కరకగూడెం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన పోడిల శ్రీనివాసరావుకు ఘన సత్కారం



కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :కరకగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) బాధ్యతలు స్వీకరించిన పోడిల శ్రీనివాసరావు ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందిస్తూ మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో చేరేలా కృషి చేయాలని కోరారు. నూతన బాధ్యతల్లో శ్రీనివాసరావు విజయవంతంగా సేవలందించాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు చౌలం కేశవరావు, ఉపాధ్యక్షులు కల్తీ విజయ్, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, బట్టుపల్లి సర్పంచ్ తోలెం రమాదేవి, చిరుమల్ల సర్పంచ్ కొమరం సుగుణ, రేగళ్ల సర్పంచ్ బాడిష పార్వతి, పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్, చొప్పాల సర్పంచ్ తోలెం సావిత్రి, గొల్లగూడెం సర్పంచ్ ఏళ్లబోయిన ముత్తమ్మ, మాజీ ఉపసర్పంచులు కొమరం వెంకటేశ్వర్లు, బాడిష లక్ష్మీనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి..

టీయూడబ్ల్యూజే హెచ్ 143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్



పెద్దపల్లి జూలై 27 : (లోకల్ గైడ్ )పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టి యు డబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్- 143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50% రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని సావదాణంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని, ఇంకా మిగిలిన ఉన్న జర్నలిస్టుల పట్ల సైతం కలెక్టర్ సానంబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని వందకు వందశాతం అర్హత గల జర్నలిస్టులందరికి అక్కడేషన్ కార్లు ఇచ్చుకునే అవకాశం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, చేగొండ రవి కుమార్ యాదవ్, మాచర్ల వంశీ, తిర్రి సుధాకర్ గౌడ్, సుంకే రాజు, మార్వాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## ఆగస్టు 15 లోపు “జలసిరి” పనులను పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ వి.భుజంగరావు

ఈ నెల 28న మండల స్థాయి సభలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 27 : ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు వీలుగా గ్రామగ్రామాన జలసిరి కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. నిజామాబాదు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి అనంతరం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. ఈ నెల 28న అన్ని మండలాలలో మండల స్థాయి సభలు నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. అదేవిధంగా 29, 30 తేదీలలో గ్రామ పంచాయతీల స్థాయిలో గ్రామ సభలు జరపాలని అన్నారు. ఈ సభలలో ఎల్ నినో ప్రభావం గురించి, జల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా వీబీజీ రామ్-జీ పథకం కింద విరివిగా ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి జాబ్ కార్డు కలిగిన కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఏ.ఈ.ఓ లు, వీ.ఓ లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేస్తూ నిర్ణీత గడువు లోపు జలసిరి కార్యక్రమాలు అమలయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. వాటర్ షెడ్ నిర్మాణాల ద్వారా నీటి సంరక్షణ జరగడంతో పాటు కూలీలకు ఉపాధి కల్పించి పని దినాల లక్ష్యాన్ని సాధించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి రోజు సగటున 60 మందికి పని కల్పించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వీ.ఓ భవన నిర్మాణ పనులను కూడా నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి

7వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక నివాళి



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 27:భారత రాజకీయ చరిత్రలో విలువల రాజకీయాలకు, పార్లమెంటరీ హుందాతనానికి, రాజ్యాంగ నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన నాయకుల్లో మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. పదవుల కోసం కాదు, ప్రజాస్వామ్య విలువల కోసం రాజకీయాలు చేయాలనే సిద్ధాంతాన్ని జీవితాంతం ఆచరించిన అరుదైన ప్రజానాయకుడు ఆయన. నేడు ఆయన 7వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, అభిమానులు ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు.1942 జనవరి 16న అప్పటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా) మాడ్గుల మండల కేంద్రంలో జన్మించిన జైపాల్ రెడ్డి చిన్ననాటి నుంచే ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందారు. ప్రాథమిక విద్యను మాడ్గుల, దేవరకొండ ప్రాంతాల్లో పూర్తి చేసి, ఉన్నత విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక సమస్యలపై స్పందిస్తూ ప్రజా చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.చిన్నతనంలో పోలియో బారిన పడినప్పటికీ ఆ శారీరక వైకల్యం ఆయన సంకల్పాన్ని ఏ మాత్రం దెబ్బతీయలేదు. అపారమైన ఆత్మవిశ్వాసం, అసాధారణ మేధస్సు, అద్భుతమైన వాగ్ధాటి, రాజ్యాంగంపై లోతైన అవగాహన ఆయనను జాతీయ స్థాయి నాయకుడిగా తీర్చిదిద్దాయి.రాజకీయ జీవితాన్ని యువజన ఉద్యమాల ద్వారా ప్రారంభించిన జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీతో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టారు. అనంతరం కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. గ్రామీణాభివృద్ధి, సాగునీటి సదుపాయాలు, రైతుల సంక్షేమం, తాగునీటి సమస్యలు, విద్యాభివృద్ధి, రహదారుల నిర్మాణం వంటి అంశాలను శాసనసభలో బలంగా వినిపించారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కల్వకుర్తి ప్రాంత ప్రజలతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధం ఇప్పటికీ చిరస్మరణీయం.1975లో దేశంలో



విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన తన అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేశారు. ఆ కాలంలో రాజకీయ పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారు. తరువాత జనతా పార్టీతో కూడా రాజకీయ ప్రయాణం కొనసాగించి, విలువల రాజకీయాల పట్ల తన నిబద్ధతను చాటారు. అనంతరం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు.లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన జైపాల్ రెడ్డి పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాలు నేటికీ రాజకీయ శాస్త్ర విద్యార్థులకు ఆదర్శంగా చెప్పబడుతున్నాయి. ఏ అంశంపైనైనా వాస్తవాధారాలతో, రాజ్యాంగ దృక్పథంతో మాట్లాడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా సమాన గౌరవంతో ఆయన అభిప్రాయాలను ఆలకించేవారు.పార్లమెంటరీ సంప్రదాయాలను పరిరక్షించడంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారు. ఈ పురస్కారం ఆయన మేధస్సుకు, చర్చా నైపుణ్యానికి, ప్రజాస్వామ్య నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.కేంద్ర ప్రభుత్వంలో సమాచార ప్రసార శాఖ, పట్టణాభివృద్ధి శాఖ, పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ, విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక శాఖ వంటి కీలక మంత్రిత్వ శాఖలకు ఆయన నాయకత్వం వహించారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, సమర్థ నిర్ణయాలు, ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. పరిపాలనలో నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరిని పాటించిన నాయకుడిగా పేరుపొందారు.పదవులు వచ్చినప్పుడు గర్వపడకుండా, పదవులు లేనప్పుడు నిరాశ చెందకుండా సమానంగా వ్యవహరించడం జైపాల్ రెడ్డి వ్యక్తిత్వంలోని గొప్ప లక్షణం. రాజకీయ ప్రత్యర్థులతో కూడా వ్యక్తిగత స్నేహాన్ని కొనసాగిస్తూ హుందాతనంతో వ్యవహరించేవారు. విమర్శలు చేసినా అవి వ్యక్తులపై కాకుండా విధానాలపై మాత్రమే ఉండేవి. అందుకే అన్ని రాజకీయ పార్టీల నాయకుల గౌరవాన్ని ఆయన సంపాదించారు.తెలంగాణ ప్రాంత అభివృద్ధి, ముఖ్యంగా కల్వకుర్తి పరిసర ప్రాంతాల సమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ రహదారులు, విద్యా సంస్థల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ ప్రాంత ప్రజలు నేటికీ ఆయనను ఆప్యాయంగా స్మరించుకోవడానికి ఇదే కారణం.జైపాల్ రెడ్డి కుటుంబానికి ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సతీమణి గీతా రెడ్డి, జైపాల్ రెడ్డి గారి సోదరుని కుమార్తె కావడం గమనార్హం. ఈ కుటుంబం తెలంగాణ రాజకీయ, సామాజిక చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించింది.రాజకీయాల్లో నేడు విలువలు తగ్గుతున్నాయనే చర్చ జరుగుతున్న సమయంలో జైపాల్ రెడ్డి జీవితం మరింత ప్రాసంగికంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజకీయ నాయకులు ఎలా వ్యవహరించాలో ఆయన



జీవితం స్పష్టమైన సందేశాన్ని అందిస్తోంది. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజ్యాంగ విలువలను కాపాడాలనే ఆయన తపన ప్రతి ప్రజాప్రతినిధికి ఆదర్శం.2019 జూలై 28న ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, ప్రసంగాలు, ప్రజాస్వామ్య నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటికీ సజీవంగానే ఉన్నాయి. రాజకీయాల్లో నిజాయితీ, నిబద్ధత, హుందాతనం, మేధస్సు కలగలిపిన నాయకత్వం ఎలా ఉండాలో ఆయన జీవితం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.జైపాల్ రెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా ఆయనకు లోకల్ గైడ్ దినపత్రిక ఘన నివాళులర్పిస్తోంది. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలిచి, విలువలతో కూడిన రాజకీయాలకు దిక్సూచిగా కొనసాగాలని ఆకాంక్షిద్దాం.ఈ కథనం ఆదివారం ప్రత్యేకం, వర్ధంతి ప్రత్యేకం లేదా ఫుల్ పేజ్ ఫీచర్ రూపంలో ప్రచురించేందుకు అనువుగా రూపొందించబడింది.

## ప్రజావాణికి 166 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 27 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హరీష్ రావు శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయానికి విరాళం

ఆలయం అన్నదాన భవనానికి రూ.3 లక్షల విలువైన గ్రానైట్ విరాళం అందించిన హరీష్ రావు



సిద్దిపేట, జూలై 27( లోకల్ గైడ్): సిద్దిపేట పట్టణం 26వ వార్డులోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర దేవాలయం ప్రాంగణంలో నిర్మిస్తున్న అన్నదాన భవనానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు రూ.3 లక్షల విలువైన గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు.దేవాలయ అభివృద్ధి, అన్నదాన భవనం నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరగా, ఇచ్చిన హామీ మేరకు హరీష్ రావు గ్రానైట్‌ను అందించినట్లు తెలిపారు. ఈ గ్రానైట్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ కౌన్సిలర్ కేమ్మసారం ప్రవీణ్, అనగోని వినోద్ గౌడ్ ఆలయ కమిటీకి అప్పగించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ, సిద్దిపేటలోని దేవాలయాలు, అన్నదాన భవనాల అభివృద్ధికి హరీష్ రావు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కాకుండా ప్రస్తుతం కూడా తన సొంత నిధులతో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. అన్నదాన భవనం ప్రారంభోత్సవానికి హరీష్ రావు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రానైట్ విరాళంగా అందించిన హరీష్ రావుకు ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డు సభ్యులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి.. లేకుంటే ఉద్యమం తీవ్రతరం: బీఆర్ఎస్వీ



సిద్దిపేట, జూలై 27(లోకల్ గైడ్): సిద్దిపేట బీసీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ శ్రీలత నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులు రెండు కిలోమీటర్లు



నడుచుకుంటూ వచ్చి తమ సమస్యలను తెలియజేసినా, ప్రిన్సిపాల్ స్పందించకపోవడం బాధాకరమని నాయకులు విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సంక్షేమంగా ఉన్న గురుకుల విద్యాసంస్థలను ప్రస్తుత ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. విద్యార్థులను తల్లిదండ్రుల్లా చూసుకోవాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించడం లేదని, దీనికి బాధ్యులైన ప్రిన్సిపాల్ శ్రీలతను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రమోషన్ పొందిన పోలీసు అధికారులను అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్



సిద్దిపేట, జూలై 27(లోకల్ గైడ్): సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదోన్నతి పొందిన పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐలుగా ఈ. సాయిలు, ఎస్. శ్రీనివాస్, వి. మురళి, కె. మల్లేశం, బదిలీపై సిద్ధిపేటకు వచ్చిన ఎన్. తిరుమల బాబు పదోన్నతి పొందగా, ఏఎస్ఐల నుంచి ఎస్ఐలుగా జి. రామ్ రెడ్డి, పి. సత్యనారాయణ రెడ్డి పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పదోన్నతులు హోదాతో పాటు బాధ్యతలను కూడా పెంచుతాయని పేర్కొన్నారు. పదోన్నతి పొందిన అధికారులు మరింత ఉత్సాహంతో, ప్రజా సేవే పరమావధిగా విధులు నిర్వర్తించాలని సూచించారు. క్రమశిక్షణ, బాధ్యత, విధుల పట్ల నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ పోలీస్ శాఖలో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పెరిగిన బాధ్యతలకు అనుగుణంగా ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని సీపీ పిలుపునిచ్చారు.రి

## యాకన్న గూడెం డైవర్షన్ బ్రిడ్జిని పరిశీలన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



ములుగు జిల్లావెంకటాపురం (లోకల్ గైడ్ )వెంకటాపురం చర్ల ప్రధాన రహదారిలోనే ఏదిర సమీపంలోనే ఏకన్నగూడెం వంతెన బలహీన పడడంతో నిర్మించిన డైవర్షన్ బ్రిడ్జి పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం పరిశీలించారు ఏకన్న గూడెం గ్రామం వద్ద నిర్మించిన డైవర్షన్ బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో నిర్మాణ నాణ్యత ప్రజలకు రాకపోకల సౌకర్యం వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు ప్రజలకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు డ్రైవర్సన్ బ్రిడ్జి పూర్తి అవడంతో ఈ ప్రాంతంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు

## ప్రజావాణిలో 165 దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ




లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ.వెంకటా చారి, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, డీఆర్ఓ స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) పూజ, జడ్పీ సీఈఓ సుధీర్, లతో కలిసి ప్రజల నుండి ( 165) ప్రజా ఫిర్యాదు లను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట స్థాయి లో సి ఎం ప్రజావాణికి వచ్చిన ప్రజా వాణి ఫిర్యాదుల రిపోర్ట్ ను జిల్లా కు పంపించారని, జిల్లాకు సంబంధించి వచ్చిన దరకాస్తులను జిల్లా అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వచ్చిన ఫిర్యాదును మీ స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలనీ ఆయన అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ప్రజావాణిలో ఆరోగ్యం, వ్యవసాయం,గిరిజన సంక్షేమం ,గ్రామీణ అభివృద్ధి, గ్రామ పంచాయతి,హౌసింగ్, పెన్షన్, విద్యుత్తు, విద్యా,శిశు సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ,గురుకులాలు తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయన్నారు.

## దేవాదుల ప్రాజెక్టులో పని చేయని మోటార్‌ను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు

నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి : అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :దేవాదుల ఎత్తిపోతల పథకంలో మరమ్మతులో ఉన్న పని చేయని మోటార్‌ను అత్యంత వేగంగా మరమ్మతులు పూర్తి చేసి తిరిగి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వర్షపాతం



పరిస్థితులు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం వద్దనున్న దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో కొనసాగుతున్న నీటి ఎత్తిపోతల ప్రక్రియ, మోటార్ల పనితీరు, మరమ్మతులో ఉన్న మోటార్ పురోగతి, నీటి సరఫరా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరాలు తెలియజేస్తూ ప్రస్తుతం తొమ్మిది మోటార్లు 24 గంటలపాటు నిరంతరాయంగా నీటిని ఎత్తిపోస్తున్నాయని తెలిపారు. మరమ్మతులో ఉన్న మరో మోటార్‌ను మేఘా సంస్థ సాంకేతిక నిపుణులు పరిశీలిస్తున్నారని, మెకానికల్ సీల్ వద్ద తలెత్తిన లోపాన్ని గుర్తించి మరమ్మతులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెకానికల్ సీల్‌ను పూర్తిగా తెరిచి లోపాన్ని ఖచ్చితంగా గుర్తించి, తలెత్తిన సమస్యను వేగవంతంగా పరిష్కరించి మోటార్‌ను త్వరితగతిన పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులతో పాటు ఏజెన్సీ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. అలాగే రానున్న రోజుల వర్షపాతం, నీటి లభ్యత, తాగునీరు, సాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్, డీఈ శరత్, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలే సాగు చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హేమావతి




సిద్ధిపేట, జూలై 27(లోకల్ గైడ్): వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తప్పనిసరిగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి సూచించారు. సోమవారం సిద్ధిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనమేళాను ఆమె ప్రారంభించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సాధారణంగా నమోదవాల్సిన 256 మిల్లీమీటర్ల వర్షపాతానికి బదులుగా కేవలం 176 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైందన్నారు. హుస్నాబాద్, వర్గల్, ములుగు మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.వరి సాగుకు అధికంగా నీరు అవసరమవుతుందని, అదే నీటితో ఆరు నుంచి ఎనిమిది ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని చెప్పారు. ఈ నెల 31 వరకు మొక్కజొన్న, పెసలు, మినుములు, అలసందలు, వేరుశనగ వంటి పంటలు, ఆగస్టు 30 వరకు రాగులు, కందులు, పొద్దుతిరుగుడు, మిల్లెట్స్, కొర్రలు, అరికెలు, ఆముదం తదితర పంటలు విత్తుకోవచ్చని రైతులకు సూచించారు.ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్, అంతరపంటలకు సబ్సిడీ లభిస్తుందని, కూరగాయలు, ఆకుకూరల సాగుకు జిల్లాలో మంచి మార్కెట్ ఉందని తెలిపారు. అలాగే ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మలచుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి పంటకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని, శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ లాభదాయక పంటలు సాగు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, స్థానిక సర్పంచ్ చింతల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం డి మిషన్ క్యాస్ట్ సేవలు విస్తరణ




కుత్బుల్లాపూర్ జులై 27 (లోకల్ గైడ్ ప్రతినిధి)సామాజిక న్యాయం, పేద ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా డి మిషన్ క్యాస్ట్ సంస్థ తన సేవలను మరింత విస్తరిస్తోంది. రాజ్‌కోట్‌లోని కార్యాలయం ద్వారా ప్రజలకు న్యాయపరమైన అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలు, వివిధ సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలను విడుదల చేశారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, న్యాయపరమైన సమస్యలకు తగిన మార్గదర్శకత్వం అందించడంతో పాటు అవసరమైన సహాయం చేయనున్నట్లు వెల్లడించారు.సంస్థ చేపడుతున్న సేవల్లో ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక చైతన్యం, హక్కులపై అవగాహన, అవసరమైన వారికి న్యాయ సలహాలు వంటి అంశాలు ప్రధానంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సంస్థను సంప్రదించాలని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూళిపాళ్ల సీతారాం, ఉపేంద్ర నాథ్ రెడ్డి, షేక్ ఆరిఫ్, సుదర్శన్ రావు, రామ్ సుబ్బారెడ్డి, వివేక్ పాతూరి, శ్రీనివాస్, ఆంజనేయులు, సీతారామదాసు, వివి రావు, భీమేష్, నరేందర్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు..సంప్రదింపుల కోసం సంస్థ కరపత్రంలో పేర్కొన్న నంబర్లు: 99662 65069, 91779 58989.

## ఆగస్టు 6 నుండి 14 వరకు పాద యాత్రలు, - సెప్టెంబరు 1వ తేదీన ఛలో ఢిల్లీ

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు....వెల్లడి**




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకుండా, పూర్తిగా మొండి వైఖరిని ప్రదర్శిస్తోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం, తన అహంకారపూరిత నిర్ణయాలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తోందని, ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు.?సోమవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో అశోక్ స్టాలిన్ అధ్యక్షతన సీపీఐ హనుమకొండ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ రాజకీయ పరిస్థితులను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు, తప్పుడు ప్రాధాన్యతల వల్లనే నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు.?నేడు అవినీతి, అసమర్థ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ యువతరం గళం విప్పుతున్నదని, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ రోజుల తరబడి విద్యార్థి, యువకుల ఆందోళనే ఇందుకు నిదర్శనం అని అన్నారు. అయోధ్య రామ మందిరంలో పెద్ద ఎత్తున రామ భక్తుల కానుకల చోరీ జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, కుంభకోణం బయట పడినా నిందితులను రక్షించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. దేవాలయములో దోపిడీకి బిజెపి బాధ్యత వహించాలన్నారు. హిందూత్వం పేరు చెప్పి ఆలయ సంపద దోపిడీ చేశారని, బీజేపీ నాయకులు దీనిపై సమాధానము చెప్పాలని డిమాండ్ చేశారు.

### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ

రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ?ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు, - సెప్టెంబరు 1న 'ఛలో ఢిల్లీ',?కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ అన్ని జిల్లాల్లో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రత్యేకంగా పలు నియోజకవర్గాల్లో పాదయాత్రలు జరుగుతాయని, సెప్టెంబర్ 1న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. శ్రేణులన్నీ సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్,రాష్ట్ర సమితి సభ్యులు మండ సదలక్ష్మి శిరబోయిన కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం ఇవ్వాలి: కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట, జూలై 27(లోకల్ గైడ్): జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ) సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులు, అనుమతులు, సమస్యలను క్షేత్రస్థాయిలో సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.పెట్టుబడిదారులకు అవసరమైన సహాయం, సమన్వయం అందిస్తూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించి పెట్టుబడులను ఆకర్షించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఇరిగేషన్ ఈఈతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంగపేటలో బీజేపీ మండల కార్యవర్గ సమీక్ష సమావేశం...

**- భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు- రావుల జానకిరావు..**



ములుగు జిల్లా. మంగపేట (లోకల్ గైడ్ )- ములుగు జిల్లా మంగపేట మండలంలో నీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రావుల జానకిరావు అధ్యక్షతన సోమవారం బీజేపీ మండల కార్యవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు సిరికొండ బాలరాం., రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ - జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అలాగే మండలంలోని ప్రజా సమస్యలు, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, 2026 ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సర్వే అంశాలపై సమీక్ష నిర్వహించారు.పార్టీ అభివృద్ధి కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామిడి సురేష్ పటేల్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాకనాటి వెంకటరెడ్డి, కున్నం వెంకటరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు యర్రం వీరన్ కుమార్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శులు బొల్లి కొండ, సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్, బడే జగన్మోహన్, మండల కార్యదర్శులు కుండారపు రోహిత్ కుమార్, ఇస్లావత్ శివకుమార్, బట్ట సతీష్, బూత్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు కాక లక్ష్మితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# : పోతరాజులను గ్రూప్ -1 లో చేర్చాలి కలెక్టర్ కు సంఘ నాయకుల వినతి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 27: జిల్లాలో ఉన్న పోతరాజులు, ద్యావతి, ఆసది కుల వృత్తుల వారిని పంబాలలో చేర్చి గ్రూప్ 1 కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా పోతరాజులు, ద్యావతి, పంబాల, ఆసది, కొలుపుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊమ్మెడ నారాయణ మాట్లాడుతూ కరీంనగర్, జగిత్యాల్, ఇతర జిల్లాల్లో పోతరాజు కుల వృత్తి వారిని గెజిట్ లో ఉన్నట్లుగా పంబాలగా కుల ధ్రువీకరణ తహసీల్దార్ లు ఇస్తున్నారని గుర్తు చేసారు. నిజామాబాద్ కు వచ్చిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య యస్.సి. వర్గీకరణ కమీషన్ కలిసి ఉపకులం పేర్లు జాబితాలో నమోదు చేయించమని అడుగగా రివ్యూ రిపోర్టు ఇస్తామని, 'పంబాల' ఉపకులంగా జిల్లా కలెక్టర్ విన్నవించుకొంటే, కలెక్టర్ ఆర్.డి.ఓ. యం.ఆర్.ఓలకు సూచనలిచ్చి, "పంబాల" కుల సర్టిఫికెట్లు జారీ చేయించగలరని చెప్పినారని ఆయన తెలిపారు. గ్రామ దేవతలను పూజించే పోతరాజు, ద్యావతి, ఆసది, కొలుపుల వారిని 'పంబాల'గా గుర్తించి కుల ధ్రువీకరణ జారీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, నాయకులు బక్కూరి గంగాధర్, మురళి, అనంత్ కుమార్, సదాశివ్,కోటేశ్వర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతో లక్ష్యాన్ని సాధించుకోవాలి ట్రైనీ ఏఏఓ ఆనంద్ కుమార్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 27: ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న శిక్షణ, అధ్యయన వనరులను అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను సాధించుకోవాలని ట్రైనీ అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ఎం. ఆనంద్ కుమార్ సూచించారు. డైరెక్టర్ డా.దేవిదాస్ సక్పాల్ అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు సోమవారం పరీక్షలో విజయం గురించి మెలకువలను బోధించారు. ఈ సందర్భంగా ఆనంద్



కుమార్ మాట్లాడుతూ, సివిల్ సర్వీసులు, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర సాధన ఎంతో అవసరమని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని అభ్యర్థులకు సూచించారు. అభ్యర్థులు సందేహాలను పంచుకోగా, విలువైన సూచనలు ఏఏఓ నివృత్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఆఫీసర్ అందించిన మార్గదర్శకత్వం తమకు ఎంతో ఉపయుక్తంగా ఉందని పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటున్న వారు పేర్కొన్నారు. అనంతరం అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ ను స్టడీ సర్కిల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ప్రగతి వెల్ఫేర్ సొసైటీ మరియు ఆలీప్ ఆధ్వర్యంలో ఉచిత జనపనార కుట్టు శిక్షణ ప్రారంభం

15 రోజులపాటు ఉచిత జనపనార కుట్టు శిక్షణ కార్యక్రమం






( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఫరూక్నగర్ మండలం బూర్గుల మహిళా స్వయం సహాయక సంఘాల (షగ్స్ ) సభ్యులను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహిస్తూ, వారి ఆర్థిక సాధికారతను పెంపొందించే లక్ష్యంతో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ మరియు ఆలీప్ ( అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా) సంయుక్తగా ప్రగతి రూరల్ డెవలప్‌మెంట్ సెంటర్ (పి ఆర్ డీసీ ), బూర్గులలో 15 రోజుల ఉచిత జనపనార (జ్యూట్) కుట్టు శిక్షణ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ పెర్ఫార్మెన్స్ (రాంప్ ) కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతోంది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (ఏం ఎస్ ఎమ్ ఇ ఎస్ ) వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.15 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణలో మహిళలకు జనపనార బ్యాగుల తయారీ, కుట్టు పద్ధతులు, నాణ్యత ప్రమాణాలు, డిజైన్, మార్కెటింగ్, వ్యాపార నిర్వహణ, స్వయం ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై నిపుణులచే ఉచితంగా శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా గ్రామీణ మహిళలు ఉపాధి అవకాశాలను సృష్టించుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోగలరని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలీప్ సంస్థ డైరెక్టర్ మాధవి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇంచార్జ్ ఎ. సుధీర, ఫీల్డ్ మేనేజర్ బి.జె. భరత్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సీనియర్ కో-ఆర్డినేటర్ శంకర్, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ, విమెన్ ఎంపవర్మెంట్ ఇంచార్జ్ ప్రగతి, అలాగే సంస్థ సభ్యులు తులసి, లావణ్య, జగదీష్, కార్తీక్, శ్రీకాంత్, ఛాంపియన్స్ మరియు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ బృంద సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ మహిళల్లో పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడం మరియు మహిళలను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళల సాధికారత కోసం ఇలాంటి మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ఈ సంవత్సరం 100 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంస్థ ప్రెసిడెంట్ డా. అలోక్ అగర్వాల్ గారు ఆశిస్తున్నట్టు వెల్లడించారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర విధానాలు ఉపసంహరించుకోవాలి

14 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ పునరుద్ధరించాలి --

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 27:ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)ను బలహీనపరిచే కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజావాణి కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలపై రోజురోజుకు పెరుగుతున్న ధరల భారం దృష్ట్యా చౌక ధరల దుకాణాల ద్వారా గతంలో మాదిరిగా 14 రకాల నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కార్డుదారులకు ప్రస్తుతం అమలులో ఉన్న 35 కిలోల బియ్యం పంపిణీని యథాతథంగా కొనసాగించాలని, సభ్యుల సంఖ్య ఆధారంగా 7 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఏఏవై కార్డులు పేద కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల అమలులో కీలకంగా ఉన్నాయని, బియ్యం కోటా తగ్గించడం వల్ల ఆ కార్డుల ప్రాధాన్యత దెబ్బతిని నిజమైన పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సవరణలు గ్రామీణ పేదల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీనపరిచే చర్యలు, ఉపాధి హామీ చట్ట సవరణలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోకపోతే ప్రజలను చైతన్యవంతం చేసి ఐక్య ఉద్యమాలతో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేశగాని ఉపేందర్, బానోత్ బన్సీలాల్, ఎజ్జు రత్నం, కరపటి సీతారాములు, ఎండీ ఇస్మాయిల్, తుమ్మజీ రామ్మూర్తి, దార్ల బాబు, పాసిన్ని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలి -- ఎమ్మెల్యే నాయిని..

**రూ.1.కోటి12 లక్షల తో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన..**




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై27(లోకల్ గైడ్ న్యూస్):ప్రతి కాలనీకి రోడ్లు, డ్రైనేజీలు అందించడమే లక్ష్యం..గతంలో నిధులు వెనక్కి వెళ్లాయి.. ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రజల ముందుకు వస్తున్నాయి..సోమవారం,శాయంపేట, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.పరిధిలోని 31వ డివిజన్ శాయంపేట చౌరస్తా, వాసవి కాలనీలో సుమారు రూ.1.కోటి 12 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో పట్టణం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను గత పరిస్థితులతో పోల్చి బేరీజు వేసుకోవాలని సూచించారు.గతంలో పట్టణ ప్రాంతాల్లో కూడా అనేక కాలనీలు గ్రామీణ వాతావరణాన్ని తలపించే పరిస్థితుల్లో ఉండేవని, రోడ్లు లేక, డ్రైనేజీలు లేక, ప్రాథమిక సౌకర్యాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని ప్రతి గల్లీకి, ప్రతి కాలనీకి తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.స్లమ్ ఏరియాలు, ఎస్సీ కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.కాజీపేట, సోమిడి, గొపాలపురం, శాయంపేట, దీన్‌దయాళ్ నగర్, సమ్మయ్యనగర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు విస్తృతంగా




జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని అన్నారు.ప్రజలు ఏ రాజకీయ పార్టీకి ఓటు వేసినా, ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా అభివృద్ధి విషయంలో అందరూ సమానమేనని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీకి, ప్రతి వార్డుకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.గతంలో స్మార్ట్ సిటీ నిధులు వచ్చినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించలేకపోయిన దురదృష్టకర పరిస్థితులు ఈ నగరం చూసిందని ఎమ్మెల్యే అన్నారు. ఆ నిధులను సమర్థవంతంగా వినియోగించి ఉంటే వరంగల్ నగరం మరింత అభివృద్ధి సాధించేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మాత్రం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వర్షాకాలం వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా నిధులను సాధించి, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం సులభం కాదని, అయినప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, రాజకీయాలకు అతీతంగా పట్టణ పురోగతికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు,అభిమానులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆపద మిత్ర వాలంటీర్లకు 29న కిట్లు పంపిణీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 27 : అనుకోని రీతిలో సంభవించే ప్రకృతి విపత్తుల సమయాలలో ప్రజలకు సహాయపడేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపద మిత్ర వాలంటీర్లకు 14 వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని డీ.ఆర్.డీ.ఓ, ఆపద మిత్ర నోడల్ అధికారి సాయన్న తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఈ నెల 29వ తేదీన ఉదయం 10.00 గంటలకు కిట్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లకు ఈ కిట్లు అందజేస్తామని, వాలంటీర్లు తమ గుర్తింపు కార్డులతో హాజరై కిట్లు పొందాలని నోడల్ అధికారి సాయన్న సూచించారు.**

## షాద్ నగర్ రీజనల్ పాస్టర్స్ అసోసియేషన్‌కమిటీ ఎన్నిక



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలోని గుడ్ షేఫెర్డ్ కమ్యూనిటీ చర్చ్ లో సోమవారం నాడు షాద్ నగర్ రీజనల్ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పాస్టర్ వై అభిషేక్ అబ్రహం, ఉపాధ్యక్షులుగా పాస్టర్ యు తిమోతి,ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ సి హెచ్ కృష్ణ పాల్,కోశాధికారిగా పాస్టర్ ఆర్ భాస్కర చారి,గౌరవ అధ్యక్షులుగా పి స్వామి దాస్, పాస్టర్ ఎం డానియేల్ రాజ్, నిర్వహణ కార్యదర్శిగా పాస్టర్ ఎం ఫ్రాంక్లిన్ జోసెఫ్ లను ఎన్నుకున్నారు.ఆధ్యాత్మిక సలహాదారు గా పాస్టర్ ఈశ్వరయ్య, ఆధ్యాత్మిక సలహాదారులుగా పాస్టర్ జైసన్,ఫరూఖ్‌నగర్ మండల ఇన్‌చార్జ్ గా పాస్టర్ టి రవి కుమార్,ఫరూఖ్‌నగర్ మండల కోఆర్డినేటర్ గా పాస్టర్ ఏ రాజు,కొత్తూరు మండల ఇన్‌చార్జ్ గా పాస్టర్ ప్రభాకర్,కొత్తూరు మండల కోఆర్డినేటర్లుగా పాస్టర్ ప్రభుదాస్,పాస్టర్ ఆండ్రూస్,కేశంపేట మండల ఇన్‌చార్జ్ గా పాస్టర్ శివకుమార్,కేశంపేట మండల కోఆర్డినేటర్ గా పాస్టర్ శ్రీశైలం కొందుర్గు మండల ఇన్‌చార్జ్ గా పాస్టర్ డి వీరబాబు,కొందుర్గు మండల కోఆర్డినేటర్ గా పాస్టర్ పి మోసెస్,చౌదరిగూడ మండల ఇన్‌చార్జ్ గా ఐజాక్,చౌదరిగూడ మండల కోఆర్డినేటర్గా పాస్టర్ పి యాకోబ్,నందిగామ మండల ఇన్‌చార్జ్ గా బ్రదర్ క్రీస్తుదాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు పాస్టర్ వై అభిషేక్ అబ్రహం మాట్లాడుతూ క్రైస్తవుల హక్కులకోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు, మరియు సంఘముల, క్రైస్తవుల ఐక్యత కొరకు కృషిచేస్తామని, క్రైస్తవుల క్షేమము కొరకు నిత్యము ప్రయాసపడతమని అన్నారు.ప్రభుత్వము ద్వారా లభించే వసతులు సద్వినియోగం చేసుకొనుటకు తగిన అవగాహన కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో ఉన్న పాస్టర్స్ ల చైతన్య వంతులను చేయుటకుకృషి చేస్తామని వివరించారు.

## ఘనంగా సహకార విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

-15 ఏళ్ల తర్వాత పూర్వ మిత్రులు ఒకే వేదిక పై

ఆత్మీయ సమ్మేళనం లో రిటైర్డ్ కో ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ శ్రీ కాశబోయిన అనంతరాములు ముదిరాజ్ కు ఘన సన్మానం .



ఖమ్మం:లోకలగైడ్:ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఖమ్మం నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్ లో ఘనంగా జరిగింది . 15 ఏళ్ల తరువాత పూర్వ విశ్రాంత ఉద్యోగులు ఒకచోట కలుసుకొని విధి నిర్వహణలో ఉన్నప్పుడు వారు చేసిన ఉద్యోగ బాధ్యతలను , సేవలను , తీపి గుర్తులను , జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నెమరేసుకున్నారు . పదవి విరమణ పొందిన తర్వాత



అందరూ ఎక్కడెక్కడికో వెళ్లి స్థిరపడ్డారు , ఎన్నోసార్లు కలుద్దామనుకున్న ఎవరు అందుబాటులో లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాల్లో, జిల్లాలలో ఉండడం వలన కలవలేకపోయారు . కానీ ఏదో ఒకరోజు పూర్వ ఉద్యోగులను కలవాలి అనే తపనతో ఉన్నవారికి గ్రాండ్ గాయత్రి హోటల్ వేదికగా మారింది . ఈ కార్యక్రమానికి బాధ్యుడుగా వ్యవహరించిన కె ఎస్ గోపాల్ , కాశబోయిన అనంతరాములు ను తోటి మిత్రులు సత్కరించి , సన్మానించి అభినందించారు . ఈ ఆత్మీయ సమావేశమునకు రిటైర్డ్ అధికారులు నల్లమల పూర్ణచంద్రరావు , సుబ్రమణ్య గోపాల్ , ఈగ పుల్లయ్య , బానోత్ వెంకటేశ్వర్లు , బాలసుబ్రమణ్యం , దుగ్గి నరసింహారావు , దేవులపల్లి శ్యాం సుందర్ , శీలం అప్పి రెడ్డి , ముత్యాల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు .

## వాజేడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రసాద్ బాబు రాజుగుండె పోటుతో మృతి.

-నివాళలు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



వాజేడు లోకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు రాజు ఆకస్మిక మరణం పట్ల భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం వాజేడు లో ప్రసాద్ బాబు రాజు భార్గవదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రసాద్ బాబు రాజు మరణం కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా వాజేడు మండల కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటని అన్నారు. పార్టీ అభివృద్ధికీ ప్రజాసేవ కోసం ఆయన చేసిన సేవలు శిరస్మరణీయమని కోని యాడారు ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ పార్టీ ని బలోపేతానికి విశేష కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ బాబు రాజు సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాద్ బాబు రాజుకు ఘనంగా నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్--ప్రజల సహకారం అవసరం

-- ఎస్ఐ సంతోష్ రెడ్డి




లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 27 రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని అన్నారు.చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహించిన సంతోష్ రెడ్డి బదిలీపై ఆమనగల్లు కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు, పోలీసులు పరస్పర సహకారంతో పనిచేస్తేనే శాంతియుత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. మండలంలో నేరాల నియంత్రణ తో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపారు.

## రైతన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం : మాజీలిఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

- కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ భారీ ధర్నా



పెద్దపల్లి, జులై,27:(లోకల్ గైడ్ )పెద్దపల్లి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ ఎదురుగా భారీ ధర్నాను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తక్షణమే స్పందించి సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి ప్రతిష్టంభనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అసలే తీవ్ర వర్షం పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను మార్కెట్లో వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సెంటర్లలో రూ. 266.50 కి లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల్లో చట్టవిరుద్ధంగా రూ. 320కి, డిఏపి బస్తాలను రూ.1350కి బదులు రూ.1750కి, ఎన్పీకే (ఛీఖ) బస్తాలను రూ. 1400 కి బదులు రూ. 2300వరకు అధికధరలకు విక్రయిస్తూ వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతన్నలకు సాగునీరును అందించాలని కోరారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల వ్యవసాయ మోటర్లు కాలిపోయి రైతులు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. 2014 ముందు రైతులు రాష్ట్రంలో ఎదుర్కొన్న విద్యుత్ సమస్యలను ప్రస్తుత అదే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గుర్తు చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించినట్లు నిరంతర 24గంటల ఉచిత విద్యుత్ ను నాణ్యమైన త్రీ ఫేస్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంట విక్రయించిన రైతులకు బర్దాన్ సంచుల డబ్బును వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగళ తిరుపతిరెడ్డి, నూనేటి సంపత్, మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం బైరం రామ్ రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్ సలేంద్ర రాములు, విన్నం రవీందర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, తీగల సదయ్య, చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్ రెడ్డి, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనెటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఉద్యమమా..జిల్లా పదవుల కోసమా.. కాంగ్రెస్ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలి

ప్రభుత్వంపై పోరాటమే అయితే కాంగ్రెస్‌లో జిల్లా పదవులు ఎలా వచ్చాయి

రెండు రోజుల్లో శుభవార్త' అన్నారు... వారం గడిచినా ప్రత్యామ్నాయ స్థలం జాడేదీ

ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారా. ఉద్యమాన్ని నీరుగారుస్తున్నారా

జాయింట్ కమిటీ కో-కన్వీనర్ బిచ్యా నాయక్ ఘాటు ప్రశ్నలు



కొత్తూరు, జూలై 27 (లోకల్ గైడ్)సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పోరాటం ప్రస్తుతం రెండు భాగాలుగా విడిపోయిందని, ఒకవైపు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు కలిసి జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుండగా, మరోవైపు కాంగ్రెస్ నాయకులు మాత్రం ఉద్యమం పేరుతో జిల్లా స్థాయి పార్టీ పదవులు పొందుతున్నారని లిసిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పోరాట జాయింట్ కమిటీ కో-కన్వీనర్ బిచ్యా నాయక్ విమర్శించారు.సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పోరాట యాక్షన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "లికాంగ్రెస్ నాయకులు ప్రభుత్వంపైనే నిజంగా ఉద్యమం చేస్తుంటే ఆ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. కానీ ఉద్యమం చేస్తున్న వారికే జిల్లా స్థాయి పార్టీ పదవులు ఎలా వచ్చాయి? ఇది ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అంశం. ఉద్యమం పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారా? ఉద్యమాన్ని నీరుగారుస్తున్నారా" అని ప్రశ్నించారు.డంపింగ్ యార్డ్ అంశంపై జిల్లా కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ప్రతిపక్ష పార్టీల నాయకులను ఎందుకు ఆహ్వానించలేదని ఆయన ప్రశ్నించారు. సమావేశం అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రత్యామ్నాయ స్థలం పరిశీలిస్తున్నారు... రెండు మూడు రోజుల్లో మంచి వార్త చెబుతాం అంటూ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేశారని పేర్కొన్నారు.కలెక్టర్ గారు మాకు అలాంటి హామీ ఇవ్వలేదు. కానీ మీరు మాత్రం సోషల్ మీడియాలో ప్రచారం చేసి హల్‌చల్ చేశారు. రెండు మూడు రోజుల్లో శుభవార్త అన్నారు.ఇప్పుడు వారం రోజులు గడిచింది. ప్రత్యామ్నాయ స్థలం ఏమైంది? ప్రజలకు ఇచ్చిన హామీ ఏమైంది? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా?" అని జాయింట్ కమిటీ కో-ఆర్డినేటర్ బిచ్యా నాయక్ నిలదీశారు.యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, "ప్రజలను, ముఖ్యంగా యువతను మోసం చేసే రాజకీయాలు ఇక చెల్లవు. ఈ ఉద్యమం ఒక్క గ్రామానికి సంబంధించినది కాదు, భావితరాల భవిష్యత్తుకు సంబంధించినది. చరిత్ర చెబుతోంది... ఏ ఉద్యమమైనా యువత పాత్ర లేకుండా విజయవంతం కాలేదు. ఇప్పుడు సిద్ధాపూర్ ఉద్యమంలోనూ యువత గర్జించాల్సిన సమయం ఆసన్నమైంది. గ్రామ భవిష్యత్తు కోసం యువత ముందుకు వచ్చి పోరాటంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలియజేయాలని, ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వాలని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే రాజకీయాలకు స్వస్తి చెప్పాలని జాయింట్ కమిటీ కో-కన్వీనర్ బిచ్యా నాయక్ డిమాండ్ చేశారు.

## గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉత్తమ వైద్య సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు కృషి చేయాలి

బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై - 27: లోకల్ గైడ్:ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు సోమవారం బోనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఔషధాల లభ్యత, వార్డుల నిర్వహణ, రోగుల నమోదు విధానం, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైద్యులు సమయానికి అందుబాటులో ఉంటున్నారా, అవసరమైన పరీక్షలు, మందులు సకాలంలో అందుతున్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీసారు.ఆసుపత్రిలోని ఔషధ నిల్వల గదిని పరిశీలించిన కలెక్టర్ అత్యవసర మందులతో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన స్టాక్‌ను నిర్వహించాలని సూచించారు. మందుల వినియోగం, గడువు తేదీలు, నిల్వల నమోదును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి విశ్వాసంతో సేవలు పొందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్య సాధనలో ప్రతి వైద్యుడు, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జ్వరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట బోనకల్ తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాంకు త్రివేణి ఘన నివాళి-- వర్ధంతి సందర్భంగా స్ఫూర్తిదాయక నివాళుల కార్యక్రమం



లోకల్ గైడ్. ఖమ్మం"పెద్ద కలలు కనండి... వాటిని నిజం చేసుకునే వరకు నిరంతరం శ్రమించండి" అనే డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం సందేశాన్ని విద్యార్థులకు చేరవేస్తూ, త్రివేణి టాలెంట్ స్కూల్స్, మ్మం శాఖ ఆధ్వర్యంలో సోమవారం డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు.ఆయన మాట్లాడుతూ, భారత రత్న డా. కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఆయన చూపిన మార్గం ప్రతి విద్యార్థికి ఆదర్శమని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డా. కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని, విజయం సాధించాలంటే పెద్ద లక్ష్యాలు పెట్టుకుని పట్టుదలతో శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు డా. కలాం జీవిత విశేషాలపై ప్రసంగాలు చేశారు. ఉపాధ్యాయులు ఆయన ఆశయాలు, దేశాభివృద్ధికి చేసిన సేవలను వివరిస్తూ విద్యార్థుల్లో దేశభక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా సందేశాలిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారికి వినమ్ర నివాళులర్పించారు.

## ప్రజా రవాణ జీవన ప్రమాణాలను మరింత. అబివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ అడుగులు..

కొందుర్గ్ మండలంలోని పలు రోడ్ వంతెన బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు తెచ్చిన ప్రజా ప్రభుత్వం.. మహాదేవపూర్ రోడ్ బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత మరియు మన్నిక ను పరిశీలన

నాయకులు... ఎర్రవరం అంజిరెడ్డి .. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి



27 కొందుర్గ్..రంగా రెడ్డి జిల్లా కొందూర్గ్ మండలంలోని మహదేవ్‌పూర్ రోడ్ పై చేపడుతున్న వంతెన (బ్రిడ్జి) నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రవరం అంజిరెడ్డి నేడు పరిశీలించారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవల విధానాలకు వారి దీర్ఘకాలం మన్నిక కలిగేలా గట్టి నాణ్యత మరియు దృఢత్వం కలిగిన వస్తూ సామాగ్రి తో బ్రిడ్జి నిర్మించాలని మరి ఆలాగే సకాలంలో పూర్తి చేసి ప్రజా రవాణ అంతరాయాన్ని దూరం చేయాలని అక్కడ గల అధికారులకు మరియు నిర్మాణ.కాంట్రాక్టర్ కు తెలిపారుమరి అలాగే .వంతెన పనుల్లో భాగంగా కాంక్రీట్, పైపు లైన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వంతెన నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సందర్భంగా ఆయన తెలిపారు..

## వ్యవసాయానికి నిరంతర విద్యుత్ బి కే ఎస్ డిమాండ్.



నారాయణపేట జూలై 27:వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని బి కే ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం నారా యణపేట విద్యుత్ జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్, విద్యుత్ జేఈఈ రాజు నాయక్ ని కలిసి జిల్లాలో విద్యుత్ పని వేళలు రైతులకు ఇబ్బంది కలుగుతున్న సందర్భంగా చాలా గ్రామాల్లో 10 గంటల నుండి 12 గంటలు మాత్ర మే సరఫరా అవుతుందనీ ప్రస్తుతము ఇప్పుడు వరి పంటలు సాగు చేస్తున్నందు న రైతులకు విద్యుత్తు సర ఫరా 24 గంటలు ఇవ్వా లని భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర సంఘట న మంత్రి రాజారెడ్డి ఆధ్వ ర్యంలో విద్యుత్ సమస్య లపై చర్చించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ లు గాని యంత్ర పరికరాలు లూజ్ లైన్స్ ఏపీ స్విచులు విరిగిపోయిన స్తంభాలు నేలకొరిగిన స్తంభాలు మరమ్మత్తులపై వివిధ రైతాంగ సమస్యలు దృష్టిలో ఉంచుకొని సమస్యను దృష్టికి తీసుకు వచ్చారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఏల్ని నో ఉన్నందున రైతులకు వర్షా లు తక్కువ ఉన్నందున బోరు బావిలా పైనే ఆధార పడి వ్యవసాయం చేస్తున్న రైతులకు విద్యుత్తు ద్వారా సాగు చేయడానికి నీరు అవసరం ఉందన్నారు. నిరంతర విద్యుత్తు కావాల ని ప్రభుత్వం దృష్టికి రైతాంగ సమస్యలు తీసు కురావడం జరిగిందన్నారు. ఇట్టి విషయాన్ని వ్రాత పూర్వకంగా వినతి పత్రం లో కోరారు. అదేవిధంగా ప్రస్తుతము ప్రభుత్వము ఎన్ని గంటల విద్యుత్తు ఇస్తుందనే సమాచారం కావాలని కొన్ని విషయాల్లో రైతులకు ధైర్యాన్నిచ్చే సమాచారం ఇవ్వాలని రైతుల తరపున విజ్ఞప్తి చేశారు. రైతులని ఇబ్బంది పెట్టకుండా సాగు చేసే రైతులకు మనోధైర్యాన్ని ఇచ్చి పంట పండించడానికి విద్యుత్తు నిరంతరంగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి కే ఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. ఉపాధ్యక్షులు శాసముల బాలప్ప. సహకార దర్శులు కాలేశ్వరం మూర్తి మక్తల్ ఆశప్ప విద్యుత్ ప్రముఖ కావలి మైపాల్. మార్కెటింగ్ ప్రముఖ తిరుపతి గౌడ్ కోశాధికారి పటేల్ రంగారెడ్డి. జిల్లా సహకార దర్శి మల్లికార్జున్ మున్నంపల్లి. సహకార దర్శి ప్రభు మిస్కిన్ . ఓబులాపురం మైపాల్ రెడ్డి . దామరగిద్ద మండల అధ్యక్షుడు సుభాష్ మధ్యల బెడ్. నారాయణపేట నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప.ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ. తంగు విశ్వనాథ్ రెడ్డి. మక్తల్ మండల అధ్యక్షుడు కర్ణ శ్రీనివాస్ నారాయణపేట మండల అధ్యక్షుడు శాసన్పల్లి గంప శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ డ్రెస్ లో మానస అందాలు..



సోషల్ మీడియాను ఈ మధ్య సెలబ్రిటీలు పాపులారిటీ సంపాదించుకోవడానికి ఆయుధంగా మలుచుకుంటున్నారు. అందులో భాగంగానే అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా తమ ట్రెండీ ఫ్యాషన్స్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా మెప్పిస్తున్నారు. ముఖ్యంగా తమ డ్రెస్ సెన్స్ తో అమ్మాయిలకు సరికొత్త ఫ్యాషన్ ను పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యకాలంలో కాలేజ్ కి వెళ్ళే అమ్మాయిలు కూడా హీరోయిన్స్ డ్రెస్సింగ్ ను ఫాలో అవుతున్నారు అంటే ఇక సెలబ్రిటీలు ఏ రేంజ్ లో యువతను ఆకట్టుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. కాలానుకనుగుణంగా చాలా అందంగా తయారవుతూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మలు.. అటు ఫాలోవర్స్ ని కూడా పెంచుకుంటున్నారు. ఒకవైపు అందాలు ఆరబోస్తూ మరొకవైపు కొన్ని ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ భారీగా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్న విషయం తెలిసిందే . ఇదిలా ఉండగా ఇప్పుడు తన అందంతో ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా ఘాటు మిర్చీలా రెడ్ డ్రెస్ లో ఫోటోలు షేర్ చేసి అందరినీ ఆకట్టుకుంది మానస వారణాసి.అందం , అభినయంతో అభిమానులను ఆకట్టుకునే ఈ చిన్నది సింపుల్ స్టైల్ తో మనసుకు హత్తుకునేలా ఫోటోలకు ఫోజులిచ్చింది.



విషయంలోకి వెళ్తే.. సంతోష్ శోభన్ హీరోగా మానస వారణాసి హీరోయిన్గా తెరకెక్కుతున్న చిత్రం కపుల్ ఫ్రెండ్లీ . ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఇటీవల మంగళవారం హైదరాబాదులో ఒక ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర బృందం. అందులో భాగంగానే తన అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్ తో అందర్నీ ఆకట్టుకున్న ఈమె.. అవే ఫోటోలను ఫోటోషూట్ నిర్వహించి సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇందులో సింపుల్ స్టైల్ తో ఆకట్టుకుంటూనే మరొకవైపు గార్జియస్ లుక్ లో కనిపించి ఆడియన్స్ హృదయాలను దోచుకుంది. అసలు గుట్టు విప్పిన నిఖిల్ ఇకపోతే ఈ లుక్ లో ఈమెను చూసిన కొంతమంది అభిమానులు జూనియర్ అనుపమ అంటూ కామెంట్ కూడా చేస్తున్నారు. మొత్తానికైతే మానస వారణాసి పంచుకున్న ఈ లేటెస్ట్ ఫోటోషూట్ విపరీతంగా వైరల్గా మారింది. ఇకపోతే వాలెంటైన్స్ డే సందర్భంగా తన సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో.. తాజాగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో మానస వారణాసి మాట్లాడుతూ.. ప్రేమపై తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చింది. మనం మన ఇంట్లో మన కుటుంబ సభ్యుల మధ్య ఎంత భద్రతగా ఫీల్ అవుతామో ..ప్రేమికుడి వద్ద అంతే భద్రతగా ఉండాలి. అదే అసలైన ప్రేమకు నిర్వచనం అంటూ చెప్పుకొచ్చింది.. మొత్తానికైతే అటు తన నటనతోనే కాదు ఇటు అద్భుతమైన అభిప్రాయాలను పంచుకుంటూ వార్తల్లో నిలుస్తోంది మానస వారణాసి. మానస వారణాసి తెలంగాణకు చెందిన మోడల్.. కోకోకోల మ్యూజిక్ హాల్ 2021 భారతదేశం తరఫున మిస్ వరల్డ్ పోటీలలో ప్రాతినిధ్యం వహించి పదవ స్థానంలో నిలిచింది.

# ప్రొటీన్లతో అలసట మాయం!

ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు ఆఫీసులో ఒత్తిడి, అలసటతో సతమతమవుతాం. ఇలాంటి బిజీ లైఫ్స్టైల్తో ఎదురయ్యే అలసటను దూరం చేసుకొని చురుగ్గా మారాలంటే ప్రొటీన్లు నిండిన ఆహార పదార్థాలను రోజువారీ డైట్లో చేర్చుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

నట్స్

ప్రొటీన్లతో నిండిన బాదంపప్పు, పిస్తా, అక్రోట్.. వంటి గింజలను ప్రతిరోజూ మితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయట. సలాడ్లు, ఉడికించిన కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

పాలు, పాల పదార్థాలు

కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాలు, పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచడానికీ తోడ్పడతాయట. ఈ క్రమంలో తక్కువ కొవ్వులుండే పాల



పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

సోయాబీన్స్

సోయాబీన్స్లో ప్రొటీన్ల మోతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. అయితే ఇవి కొంతమందికి పడకపోవచ్చు. అలాంటి వారు వీటిని తీసుకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

ఇవి కూడా!

జి బఠాణీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది. జి చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి. జి మాంసాహారంలోనూ ప్రొటీన్లు మెండుగా ఉంటాయి. అయితే వీటిలో కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలంటున్నారు నిపుణులు. జి కోడిగుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది. కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్న వారు, గుండెజబ్బులు.. వంటి సమస్యలున్న వారు డాక్టర్ సలహా తీసుకున్న తర్వాతే వీటిని ఆహారంలో చేర్చుకోవాలి

# మినీ ఫ్రాక్ లో పిచ్చెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి..



ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులను అలరించడానికి నిత్యం పరితపిస్తున్న హీరోయిన్స్ ఎంతోమంది ఉన్నారు. ముఖానికి మేకప్ వేసుకుని కెమెరా ముందు దర్శనమిచ్చే ఈ అమ్మాయిలు.. తమ అందాలతో యువతను విపరీతంగా అలరిస్తున్నారు అనడంలో సందేహం లేదు. నిత్యం సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండే ఈ హీరోయిన్స్ అభిమానులను ఎప్పటికప్పుడు అలరించడానికి భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఫోటోషూట్ అంటూ ప్రత్యేకంగా కొన్ని ప్రదేశాలను కూడా ఎంపిక చేసుకొని తమ అందాలతో ఆడియన్స్ హృదయాలను దోచుకుంటున్నారు. అందులో భాగంగానే ప్రముఖ యంగ్ బ్యూటీ సిమ్రాన్ చౌదరి కూడా తన అందాలతో ఆకట్టుకోవడానికి మరోసారి అభిమానుల ముందుకు వచ్చేసింది. అయితే ఈసారి తన ఫోటోషూట్ ను టెన్నిస్ కోర్టు నుంచి షేర్ చేసుకోవడం గమనార్హం. స్కై బ్లూ అండ్ వైట్ మినీ స్కర్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పైగా ఉల్లి పొరలాంటి వైట్ కలర్ షర్ట్ ధరించి పలు రకాల ఫోజులతో యువతను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే కాకుండా అమ్మడి అందానికి ముగ్ధులవుతున్నారు. విశ్వక్ సేన్ పాగల్, అథర్వ వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న సిమ్రాన్ చౌదరి ఈ ఏడాది 'వనవీర' సినిమాతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించింది. 2026 జనవరి 1న విడుదలైన తెలుగు యాక్షన్ డ్రామా చిత్రంగా వచ్చిన ఈ చిత్రానికి అవినాష్ తిరువీధుల దర్శకత్వం వహించారు. నందు విజయ్ కృష్ణ తో కలిసి నటించారు. పౌరాణిక ప్రేరేపిత యాక్షన్ చిత్రమే కానీ అంచనాలు పెద్దగా లేకపోవడం వల్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్దగా రాణించలేదు. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. మరోవైపు టీవీ సిరీస్ 'మిషన్ తఫాసీ' లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఇది షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. అలాగే తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న 'ఈ నగరానికి ఏమైంది?' సీక్వెల్ లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఈ నగరానికి ఏమైంది రిపీట్ ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. కాలేజ్ ఫ్రెండ్షిప్, ఫన్, కలలు వంటి అంశాలను మిళితం చేస్తూ చాలా సహజంగా చూపించిన ఈ నగరానికి ఏమైంది అనే సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది . ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా ఈ నగరానికి ఏమైంది రిపీట్ అంటూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. మొత్తానికైతే సిమ్రాన్ చౌదరి ఇలా ఒకవైపు వరుస సినిమాలలో హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.



# 2027:టాప్ క్రేజీ
## పాన్ ఇండియా మూవీస్ ఇవే!





పాన్ ఇండియా సినిమాల ప్రవాహం తరువాత ఎక్కడా చూసినా, ఏ నోట విన్నా వినిపిస్తున్న మాట సౌత్..సౌత్.. బాలీవుడ్ ప్రభావం భారీగా తగ్గడం, క్రేజీ స్టార్ల సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్లుగా మారడంతో సౌత్తో పాటు నార్త్ ప్రేక్షకులు కూడా ఇప్పుడు సౌత్ సినిమాల జపం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది సౌత్ నుంచి భారీ క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నాయి. వేల కోట్ల మేర బిజినెస్ చేయడానికి రెడీ అవుతున్నాయి. అందులో టాప్ 4 సినిమాలపై ఇప్పుడు ప్రత్యేకమైన చర్చ జరుగుతోంది. 2027లో అత్యంత హైప్పి సొంతం చేసుకున్న సినిమాలు రజనీ-కమల్ల కాంబినేషన్ల రానున్న భారీ మల్టీస్టారర్ ఒకటి. ఇదే తరహాలో అల్లు అర్జున్, అట్లీల కాంబినేషన్లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ మూవీ మరొకటి. జక్కన్న, సూపర్ స్టార్ మహేష్బాబుల తొలి కాంబినేషన్లో రూపొందుతున్న -వారణాసి- మూడవది. క్రేజీ సినిమాలతో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకుంటున్న సందీప్రెడ్డి వంగ, ప్రభాస్ కలయికలో రూపొందుతున్న మోస్ట్ యాంటిసీపేటెడ్ మూవీ -స్పిరిట్- నాలుగవది. ఈ వరుసలో రజనీ- కమల్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. దాదాపు 46 విరామం తరువాత మళ్లీ వీరిద్దరు కలిసి చేస్తున్న భారీ మల్టీస్టారర్ మూవీగా దీన్ని చెబుతున్నారు. డార్క్ కామెడీ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ మూవీకి -జైలర్- డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్నాడు. ఇటీవలే దీనికి సంబంధించిన ఓ ప్రోమోని కూడా షూట్ చేసినట్టుగా తెలిసింది. ఈ ప్రాజెక్ట్పై భారీ అంచనాలున్నాయి. 80వ దశకం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా దీన్ని నెల్సన్ తెరకెక్కించబోతున్నాడు. బిజినెస్ కూడా రికార్డు స్థాయిలో జరగనున్న ఈ మూవీ 2027లో వన్ ఆఫ్ ద టాప్ టాక్డ్ మూవీగా నిలుస్తుందని తెలుస్తోంది. -పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్లో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీపిక పదుకునే మెయిన్ హీరోయిన్గా నటిస్తున్న ఈ మూవీని హాలీవుడ్ స్టార్ సూపర్ హీరో మూవీగా తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్పై ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అత్యంత భారీ బడ్జెట్ ఫిల్మ్గా దీన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ హీరోయిన్లుగా నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే రష్మిక ఇప్పటికే సెట్లోకి ఎంట్రీ ఇవ్వడం, యాక్షన్ ఘట్టాల్లో పాల్గొనడంతో సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. హాలీవుడ్ టెక్నీషియన్లు ఈ మూవీకి వర్క్ చేస్తున్నారు. ఇది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్స్టార్ మహేష్ బాబు, జక్కన్నల తొలి కాంబినేషన్లో రూపొందుతున్న మూవీ -వారణాసి-. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక విలన్ పాత్రలో నటిస్తుండగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్గా నటిస్తోంది. ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని టైమ్ ట్రావెల్, మైథలాజికల్ డ్రామాగా రాజమౌళి తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్గా మారిన ఈ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. ప్రభాస్ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా -స్పిరిట్-. సందీప్రెడ్డి వంగ దర్శకుడు. ప్రకాష్రాజ్, కాంచన, వివేక్ ఓబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ప్రభాస్ ఫస్ట్ టైమ్ పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈ సినిమాతో బాక్సాఫీస్ రికార్డ్స్ని తిరగరాయాలని సందీప్రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నాడు. వచ్చే ఏడాది మార్చి 5న పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటు -రామయణ 2- కూడా వచ్చే ఏడాదే రానుంది. 2027 దీపావళికి ఈ భారీ మూవీని రిలీజ్ చేయబోతున్నారు. ఫస్ట్ పార్ట్ 2026 దీపావళి సందర్భంగా నవంబర్ 8న రిలీజ్ కాబోతోంది.

# బాలయ్య, వంశీతో మూవీ.. పవన్ డైరెక్టర్ ప్లాన్ ఏంటి?

టాలీవుడ్ లో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్లకు ఎప్పుడూ స్పెషల్ క్రేజ్ ఉంటుందని చెప్పాలి. అలాంటి మరొక కాంబో ఇప్పుడు ఫిక్స్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. నటసింహం నందమూరి బాలకృష్ణ, ప్రముఖ నిర్మాత నాగవంశీ, దర్శకుడు హరీష్ శంకర్ కాంబోలో మూవీ దాదాపు ఖరారైనట్లు వార్తలు వస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో అధికారిక ప్రకటన కూడా రానుందని వినికిడి అయితే చాలా కాలంగా బాలయ్యతో సినిమా చేయాలన్న ప్రయత్నంలో ఉన్న హరీష్ శంకర్ కు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ దొరికిందన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి మాస్ ఎంటర్టైన్మెంట్ సినిమాలు తీయడంలో హరీష్ శంకర్ టాలెంట్ తెలిసిందే. గబ్బర్ సింగ్, మిరపకాయ్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి సినిమాలతో తన మార్క్ చూపించారు. ముఖ్యంగా స్టార్ హీరోలను మాస్ ఆడియన్స్ కు మరింత దగ్గర చేయడం ఆయన స్పెషాలిటీ. మిస్ ఇండియా కిరీటం మిస్ అయినా.. వెండితెర 'రంభ'గా ఆమె మేజిక్ తగ్గలేదు! ఇప్పుడు బాలయ్య బాడీ లాంగ్వేజ్ కు సరిపోయే పవర్ ఫుల్ స్టోరీ రెడీ చేశాడని సమాచారం. నాగవంశీ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో ఆ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందట. అయితే హరీష్ శంకర్ ప్రస్తుతం ఫామ్ లో లేరనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఇటీవల రవితేజతో చేసిన మిస్టర్ బచ్చన్ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ కలిగించింది. డిజాస్టర్ గా నిలిచిన ఆ సినిమా తర్వాత హరీష్ కెరీర్ పై ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా ఇలాంటి సమయంలో హీరోలు దర్శకుల సెలెక్షన్ విషయంలో జాగ్రత్త పడుతుంటారు.



ఫ్లాప్ ట్రాక్ లో ఉన్న దర్శకులకు సినిమా చేసే ఛాన్స్ ఇవ్వడంలో కొంత వరకు ఆలోచిస్తారు. కానీ బాలయ్య మాత్రం వేరు. కథ నచ్చితే దర్శకుడి గత రిజల్ట్స్ ను పెద్దగా పట్టించుకోరని తెలిసిందే.టాలెంట్ ను నమ్మి అవకాశాలు ఇవ్వడం బాలయ్య స్టైల్. ఆ కారణంతోనే ఇప్పుడు హరీష్ శంకర్ కు ఛాన్స్ దక్కినట్లు తెలుస్తోంది. మరో విషయమేమిటంటే ఇప్పుడు హరీష్ శంకర్.. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మంచి హిట్ గా నిలిస్తే హరీష్ కు మళ్లీ మాస్ డైరెక్టర్ గా స్ట్రాంగ్ రీఎంట్రీ దక్కే అవకాశం ఉంది. అప్పుడు బాలయ్య ప్రాజెక్ట్ కూ మరింత బూస్ట్ వచ్చే ఛాన్స్ ఉంది. మార్కెట్, బిజినెస్ పరంగా కూడా హైప్ పెరుగుతుందనే చెప్పాలి. ఏదేమైనా బాలయ్య- హరీష్ శంకర్ కాంబో నిజమైతే మాస్ ప్రేక్షకులకు పండగే. పవర్ ఫుల్ డైలాగులు, యాక్షన్ ఎలిమెంట్స్, ఎమోషన్స్ తో పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ రూపొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం అభిమానులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జూలై 27 లోకల్ గైడ్ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 88 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికితీసుకువచ్చారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని ఆరా తీశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, శాఖల వారీగా బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కొతులారం హెచ్ఎం అక్రమాలపై చర్యలు తీసుకోకపోతే జులై 31న కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష.

'కార్పొరేట్ విద్య నియంత్రణ జే ఏ సి' హెచ్చరిక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్.మునుగోడు మండలం పరిధిలోని కొతులారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోకబత్తి వివేకానంద అవినీతి, ఫోర్జరీ సంతకాలు మరియు అభ్యంతరకర ప్రవర్తనపై గతంలో అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కార్పొరేట్ నియంత్రణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బోల్లగిరి ముకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి ని కలిసి హెచ్ఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముందస్తు నిరాహార దీక్ష వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన పక్కా ఆధారాలతో హెచ్ఎంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గతంలో వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు.గ్రామస్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు , బాధ్యతాయుతమైన పౌరుల సమక్షంలో శాంతియుతంగా నిరసన తెరిపించినప్పటికీ, విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి శాఖాపరమైన లేదా చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం అత్యంత విచారకరమన్నారు.అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల భద్రతకు భంగం కలిగిస్తున్న సదరు హెచ్ఎంపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే, ఈ నెల 31న రోజున నల్గొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట "నిరాహార దీక్ష" చేపడతామని హెచ్చరించారు. ఈ దీక్షా కాలంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, నిరసనకారుల ఆరోగ్యం క్షీణించినా దానికి విద్యాశాఖ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దోమలపల్లి గోపి, శ్రీశైలం, వంశీ, రవికుమార్, దినేష్, తరుణ్, యాదగిరి, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వైద్యం ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి జిల్లా వైద్యాధికారి చంద్రమోహన్



నారాయణపేట, జూలై 27: ప్రజల వైద్యం, ఆరోగ్యం పట్ల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. జయచంద్ర మోహన్ సూచించారు. సోమవారం మరికల్ , ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవల అమలు, జాతీయ ఆరోగ్య కార్యక్ర మాల పురోగతి, మౌలిక వసతులపై సమీక్ష నిర్వ హించారు.మరికల్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య, పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ సమయంలో తీసుకోవల సిన సమతుల్య ఆహారం, ప్రమాద సూచనలు, ప్రస వానికి ముందస్తు సన్నద్ధత, సంస్థాగత ప్రసవాల ప్రాము ఖ్యత, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అలాగే ఏఎన్సీ నమోదు, ఈడీడీ క్యాలెండర్, హై రిస్క్ గర్భిణీల పర్యవేక్షణ, ఎన్సీడీ స్క్రీనింగ్, చికిత్స ఫాలోఅప్ కార్యక్రమాలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ధన్వాడ గ్రామ సర్పంచ్‌తో సమావేశమై ఉపకేంద్ర భవన నిర్మాణం, ప్రారంభోత్సవం, పెండింగ్ బిల్లుల చెల్లింపులు,నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవస రం ఉందన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మత్తు పనులను వెంటనే చేప ట్టాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రయోగ శాల సేవలు, మాతా-శిశు ఆరోగ్య సేవలు, సంస్థాగత ప్రసవాలు, జాతీయ ఆరో గ్య కార్యక్రమాల అమలు, రికార్డుల నిర్వహణ, పరి శుభ్రత తదితర అంశాలను సమీక్షించి అన్ని సేవలను నాణ్యతతో ప్రజలకు అందించాలనిసూచించారు. అన్ని వైద్యాధికారులు, నర్సింగ్ అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందించాలని, ఎన్సీడీ స్క్రీనింగ్ లక్ష్యాల ను పూర్తిచేయాలని, ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రాఘవేం దర్ రెడ్డి, ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అనూష, జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, ఎంహెచ్ఎన్ కోఆర్డినేటర్ అరవింద్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ ఎంలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని పంట పొలాల్లో.. డంపింగ్ యార్డ్ చిచ్చు

అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన పోరాట కమిటీ

జీవో 641 రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

రోజు రోజుకు తీవ్రంగా మారుతున్న ఉద్యమం




కొత్తూర్ జులై 27 ( లోకల్ గైడ్)కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఉద్యమం మరింత ఉధృతమవుతోంది. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన తొలి సమావేశం విజయవంతంగా జరిగింది.ఈ సమావేశానికి బీఆర్ఎస్,బీజేపీ,సీపీఎం, సీపీఐతో పాటు కార్మిక, ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి, యువజన,ప్రజా సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### జీవో 641 రద్దు చేయాలని డిమాండ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధాపూర్ గ్రామంలో ఎకో పార్క్ పేరుతో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు జూలై 2న జీవో 641ను తీసుకువచ్చిందని జేఏసీ నాయకులు తెలిపారు.జీవో జారీకి ముందే సిద్ధాపూర్ గ్రామ ప్రజలు డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టి,పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని




నిర్వహించారని పేర్కొన్నారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే శంకరయ్య డంపింగ్ యార్డును రానివ్వబోమని హామీ ఇచ్చారని,అయితే ఆయన హామీ ఇచ్చిన వారం రోజులకే జీవో రావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని జేఏసీ నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో జీవో 641ను రద్దు చేసే వరకు ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి,ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను ఏకతాటిపైకి తీసుకువస్తూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### డంపింగ్ యార్డుతో ప్రజలకు తీవ్ర నష్టం: జేఏసీ

జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్ అధ్యక్షతన జరిగిన తొలి సమావేశంలో నాయకులు గ్రామ ప్రజలకు డంపింగ్ యార్డు వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. డంపింగ్ యార్డు ఏర్పాటుతో పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు చెరువులు, కుంటలు, భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టే ప్రతి కార్యక్రమంలో గ్రామ ప్రజలు భాగస్వాములై ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. జీవో 641 రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### ప్రజల కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి అండగా ఉంటా: అంజయ్య యాదవ్

సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూ పరిశ్రమల ఏర్పాటుకు భూములు సమీకరించామని, ప్రస్తుత ప్రభుత్వం అదే ప్రాంతాన్ని డంపింగ్ యార్డు కోసం కేటాయించడం దారుణమని అన్నారు.ప్రజల కోసం పనిచేసే ప్రజా సంఘాలు, జేఏసీ నాయకులు ఏ కార్యక్రమం చేపట్టినా వారి వెంట నడుస్తానని హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డు ఏర్పాటైతే సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు చేపట్టిన ఈ పోరాటంలో విజయం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.

### జేఏసీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

అనంతరం సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన వాల్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యాచరణ రూపొందిస్తామని జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పినపాక ప్రభాకర్,షాద్ నగర్ వ్యయసాయ కమిటీ మాజీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,నాయకులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, అబ్దుల్ రబ్ జామి,రాజా వరప్రసాద్,ఎమ్మె సత్యనారాయణ,బాతుక దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మెండే కృష్ణ యాదవ్,జిల్లెల్ల వెంకట్ రెడ్డి, జెట్ట కుమార్,మామిళ్ళ విట్టల్,కోస్గి శ్రీనివాస్,డోలి రవీందర్,వెంకట్ రాం రెడ్డి,గోవింద్ అశోక్,ప్రతాప్ రెడ్డి,నరేందర్ రెడ్డి,బొజ్జ శ్రీనివాస్ రెడ్డి,దన్నాడ జంగయ్య,కడల శ్రీశైలం, రాందాస్ నాయక్,బిచ్య నాయక్,బ్యాగరి సత్తయ్య,లక్ష్మణ్ నాయక్, పెంటనోళ్ల యాదగిరి,శివకుమార్,వడ్డే బాలయ్య,రెడ్యానాయక్, శ్రీధర్ చారీ,నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 2026 చివరి నాటికి టిబి నిర్మూలన లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలి లిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




కామారెడ్డి, జులై 27 లోకల్ గైడ్కామారెడ్డి జిల్లాలో క్షయ (టిబి) వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.జిల్లాలో టిబి నిర్మూలన కార్యాచరణ ప్రణాళిక అమలుపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, టిబి వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి అనుమానిత వ్యక్తికి సకాలంలో పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన ప్రతి రోగికి నాణ్యమైన చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వ్యాధి ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అధిక ప్రమాదంలో ఉన్న వర్గాలకు కఫం పరీక్షలు, ఎక్స్‌రే తదితర నిర్ధారణ సేవలను విస్తృతంగా అందించాలని సూచించారు. టిబి రోగులతో సన్నిహితంగా ఉన్న కుటుంబ సభ్యులు, ఇతర పరిచయ వ్యక్తులకు కాంటాక్ట్ ట్రేసింగ్ నిర్వహించి, అవసరమైన వారికి టిబి నివారణ చికిత్స అందించాలని తెలిపారు.హెచ్ఐవి, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడుతున్న వారిలో తప్పనిసరిగా టిబి స్క్రీనింగ్ నిర్వహించాలని, చికిత్స ప్రారంభించిన ప్రతి రోగి పూర్తిస్థాయిలో మందులు వాడేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా చూడడం ద్వారా రోగులు పూర్తిగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పౌష్టికాహార సహాయం కోసం ప్రభుత్వం అందించే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ నిధులు అర్హులైన రోగుల బ్యాంకు ఖాతాల్లో సకాలంలో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.టిబి నిర్మూలనలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ వైద్యుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి టిబి కేసును తప్పనిసరిగా నమోదు చేసి, సమగ్ర వైద్య సేవలు అందించేందుకు అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.టిబి నిర్మూలన కార్యక్రమ పురోగతిపై ప్రతి నెలా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజరీ సిబ్బంది, టిబి నియంత్రణ సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించి, లక్ష్యాల సాధనకు అవసరమైన చర్యలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.టిబి రహిత కామారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి శాఖ, ప్రతి వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ వైద్యులు , ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. టి.బి.కేసుల కు తప్పనిసరిగా కావాల్సిన పోషకాహార సహాయం కోసం ఫుడ్ బాస్కెట్ లు సరఫరా చేయడానికి ప్రతీ జిల్లా అధికారి, ఇతర ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు, ఐ.ఎం.ఏ. తదితర రంగాల వారు ముందుకు వచ్చి అట్టి టీ. బి.కేసులకు ఫుడ్ బాస్కెట్ ల కొరకు దత్తత ప్రాతిపదికన వారికి ఫుడ్ బాస్కెట్ లు అందించడానికి తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గారు సూచించారు.

## సెప్టెంబర్ 9 వరంగల్ ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల జాతీయ సదస్సును విజయవంతం చేయాలి: మందకుమార్ మాదిగ




సిద్దిపేట, జూలై 27( లోకల్ గైడ్): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి మందకుమార్ మాదిగ పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం సిద్దిపేట జిల్లాలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా, మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సదస్సు నిర్వహణ, కార్యాచరణ, మండలాల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.ఈ సమావేశంలో ముఖ్య నాయకులు మల్లిగారి యాదగిరి, ఎం రాజు,చుంచు రమేష్ రద్దయిన జిల్లా కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు బెజ్జంకి మండలం నుంచి, వడ్లూరి పరశురాములు,చింతకింది పరశురాములు, మంకాళి బాలయ్య, మోదుంపల్లి రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ముప్పుపై మాదారం అప్రమత్తం

నీటి సంరక్షణే భవిష్యత్‌కు భరోసా -- ముందస్తు చర్యలతో గ్రామాభివృద్ధికి శ్రీకారం

సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన.. గ్రామస్థుల ప్రశంసలు




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 27 : వాతావరణ మార్పులతో ఏర్పడే ఎల్ నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ రైతులకు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో రైతులకు ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై సమగ్ర అవగాహన కల్పించారు.సర్పంచ్ మాట్లాడుతూ, రాబోయే కాలంలో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు ముందుగానే ప్రణాళికాబద్ధంగా వ్యవసాయం చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంపిక చేసుకోవడంతో పాటు, వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు.వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతలు, రీచార్జ్ పిట్స్, బోర్ల వద్ద నీటి నిల్వ వ్యవస్థలు, వ్యవసాయ క్షేత్రాల్లో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ద్వారా ఇందుకు అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచి రైతులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ నాయకత్వంలో మాదారం గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని గ్రామస్థులు కొనియాడారు. ప్రతి సమస్యకు ప్రజలతో కలిసి పరిష్కారం చూపుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సర్పంచ్ సేవలు అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించడం, రైతులకు శాస్త్రీయ సూచనలు అందించడం, నీటి వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టడం వంటి చర్యలు గ్రామ భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ ) చంద్రకళ, రైతులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఎల్ నినో ప్రభావం నుంచి రక్షణకు సర్పంచ్ సూచనలు- తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి.- ప్రతి బోరు, ఇంటి వద్ద, వ్యవసాయ క్షేత్రంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి.- వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలి.- నీటి వృథాను పూర్తిగా నివారించాలి.- గ్రామంలో చెట్ల పెంపకం, పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలి.- ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని నీటి నిల్వ వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలి."నీటిని కాపాడితేనే భవిష్యత్‌ను కాపాడినట్లే.. ప్రతి రైతు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఎల్ నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చు."
-- సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్

## గుండె నొప్పితో ఆసుపత్రిలో చేరిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలి: పోట్ల శ్రీనివాసరావు



ఖమ్మం , లోకల్ గైడ్ , జూలై 27 : నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది రెడ్డి సుదర్శన్ రెడ్డి గుండె నొప్పితో సికింద్రాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన సేవలు మరింత కాలం కొనసాగాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా క్షేత్రంలోకి అడుగుపెట్టి ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పోట్ల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\